మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు

బుధవారం 20 మే 2026 పేజీలు : 16

వరి నుండి పామాయిల్ సాగుకు.. రైతులు ముందుకు రావాలి

- నల్లజర్లలో 125 ఎకరాల్లో పామాయిల్ ప్లాంటేషన్ ప్రారంభించిన కలెక్టర్ కీర్తి చేకూరి

తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19:

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. నల్లజర్ల గ్రామంలో 125 ఎకరాల్లో వరి సాగు నుండి పామాయిల్ సాగుకు పంట మార్పిడి కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం సాయంత్రం పామాయిల్ మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 వేల హెక్టార్లలో పామాయిల్ సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ముఖ్యంగా నల్లజర్ల, దేవరపల్లి మండలాలు పామాయిల్ సాగుకు అనుకూల ప్రాంతాలని తెలిపారు. నల్లజర్ల గ్రామ రైతులు సమిష్టిగా 125 ఎకరాల్లో ఒక బ్లాక్‌గా ఏర్పడి వరి నుండి పామాయిల్ సాగుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. - మిగతా వార్త 2లో

ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళిగా పలివెలలో

కొవ్వొత్తుల ర్యాలీ

- వైసిపి పాలనలో దళితులపై అనేక అకృత్యాలు
- నేరస్తులను కాపాడుతున్న జగన్ మోహన్ రెడ్డి

కొత్తపేట(మనసులో మాట) మే 19.. వైసీపీ పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన అతని డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళిగా కొత్తపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లా రమణ ఆధ్వర్యంలో మంగళవారం పలివెల పెదపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం - మిగతా వార్త 3లో

ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం

ప్రత్యేక దృష్టి

ఎస్సీ సోదర, సోదరీమణులు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకు శ్రీకారం

మిగతా 2



చందా సత్రం అభివృద్ధికి కోటిన్నర నిధులు

- అట్టహాసంగా నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం
- చందా సత్రం సేవలకు కొత్త దిశ - బాధ్యతల స్వీకరించిన నూతన కమిటీ
- కూటమి సమన్వయానికి చందా సత్రం కమిటీ నిదర్శనం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- పుష్కరాల దృష్ట్యా చందా సత్రం అభివృద్ధికి భారీ ప్రణాళికలు
- సేవా భావంతో పనిచేస్తాం : చైర్మన్ పెంటపాటి సుభాష్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: రాజమహేంద్రవరంలోని చందా సత్రం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షతన చందా సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండోమెంట్స్ పరిధిలోని - మిగతా వార్త 2లో

రాజా రాజీలేని పోరాటం

- ఎట్టకేలకు దిగివచ్చిన మట్టి మాఫియా..
- బాధితులకు రూ.20 లక్షలు పరిహారం ఇచ్చేందుకు అంగీకారం

- మిగతా వార్త 2లో

రాజా రాజీలేని పోరాటం

- ఎట్టకేలకు దిగివచ్చిన మట్టి మాఫియా..
- బాధితులకు రూ.20 లక్షలు పరిహారం ఇచ్చేందుకు అంగీకారం

రాజమహేంద్రవరం ప్రతినిధి (మనసులో మాట), మే 19: కోరుకొండలో మట్టితో వెళుతున్న టిప్పర్ లారీ ఢీకొని చనిపోయిన నొక్కి రాజీవ్ కుటుంబానికి న్యాయం చేయాలని మృతదేహం పక్కనే ఆందోళనకు దిగిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాస్ వార్నింగ్ కు మట్టి మాఫియా దిగి వచ్చింది. రాజా రాజీలేని పోరాటంతో మృతుని కుటుంబానికి ఓదార్పు లభించింది. ఆర్థిక భరోసా కలిగింది. పోయిన ప్రాణాన్ని తిరిగి రప్పించలేము కానీ..రాజా పోరాటంలో ఆ కుటుంబానికి కొండంత భరోసా లభించింది. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ కదిలేది లేదంటూ..మృతదేహం పక్కనే నిద్రాహారాలు మాని 12 గంటల పాటు రాజా రోడ్డుపైనే బైఠాయించడం..తండ్రి జక్కంపూడి రామ్మోహన్ రావును తలపించారు.

కోరుకొండ మండలంలో ఈ నెల 17వ తేదీ ఆదివారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీ ఢీకొనడంతో నొక్కి రాజు వర్మ (27) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు సోలపు విక్కీ తీవ్ర గాయాలపాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే రాజానగరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా హుటాహుటిన జంబూపట్నం గ్రామంలోని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేస్తూ జక్కంపూడి రాజా రాత్రంతా రోడ్డు మీదనే..మృతదేహం వద్ద బైఠాయించారు. పోలీసులు రంగప్రవేశం చేశారు. ఒక దశలో పోలీసులకు, జక్కంపూడి రాజాకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మరో వైపు జాతీయ రహదారిపై మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు బైఠాయించి ఆందోళన నిర్వహించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వాహనదారులకు అంతరాయం లేకుండా నిరసనకారులను పోలీసు వాహనంలో రాజమహేంద్రవరం, కొవ్వూరు, దేవరపల్లి, నల్లజర్ల పోలీసు స్టేషన్లకు తరలించారు.

మృతదేహాన్ని పోలీసులు తరలించే క్రమంలో జక్కంపూడి రాజా అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులకు రాజాకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సీఎం ఆఫీసు నుంచి వత్తిళ్ళు, లాఠీ ఛార్జీలు, అరెస్టులతో పోలీసులు ఉద్రిక్తతలు సృష్టించినా ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. "న్యాయం చేయకుండా మృతదేహాన్ని తరలిస్తే..365 రోజులు రోడ్డుపైనే ఉద్యమిస్తాం" అని రాజా పోలీసులను ఉద్దేశించి హెచ్చరించారు. ఎట్టకేలకు మట్టి మాఫియా, అధికారులు తలొగ్గారు. బాధితులకు మొత్తం రూ.20 లక్షలు పరిహారం అందేలా అంగీకారం కుదిరింది. మట్టి మాఫియా రూ.15 లక్షలు, మరో రూ.5 లక్షలు జక్కంపూడి రాజా వెరసి రూ.20 లక్షలు. ఈ మొత్తంలో మృతుడి కుటుంబానికి రూ.18 లక్షలు, గాయపడిన విక్కీకి రూ.2 లక్షలు అందజేయడానికి నిర్ణయించారు.

మృతుని కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలి: డాక్టర్ సత్తి.. అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ కోరుకొండలో మృతుడు రాజు వర్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్రమ మట్టి మాఫియా ధన దాహం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక అమాయక యువకుడి ప్రాణాన్ని బలితీసుకున్నాయని అన్నారు. రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, టిప్పర్ల అతివేగం ప్రజలకు ప్రాణాంతకంగా మారాయన్నారు. ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖలు చూస్తూ ఊరుకోవడం దారుణమని అన్నారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యంతో జరిగిన హత్య అని మండిపడ్డారు. మృతుడు రాజు వర్మ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఎక్స్ గ్రేషియా ప్రకటించి న్యాయం చేయాలని డిమాండు చేశారు. అలాగే తీవ్రంగా గాయపడిన విక్కీకి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండు చేశారు.

వరి నుండి పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలి

- మొదటి పేజీ తరువాయి పామాయిల్ సాగులో ప్రారంభ నాలుగేళ్లలో ప్రధాన దిగుబడి రాకపోయినా, రైతులు మిశ్రమ పంటల సాగు ద్వారా ఆదాయం పొందవచ్చని కలెక్టర్ వివరించారు. పామాయిల్ సాగు ప్రాంతానికి రహదారి సౌకర్యం లేదని రైతులు తెలియజేయగా, రోడ్డు ఏర్పాటుకు ఆయిల్ కంపెనీ లేదా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పామాయిల్ హార్వెస్టింగ్ సమయంలో విద్యుత్తు షాక్ ప్రమాదాలు జరగకుండా ఇన్సులేషన్ కలిగిన పోల్స్ మాత్రమే వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రారంభంలో దిగుబడి కొంత తగ్గినా ఎరువులు, పురుగుమందుల ఖర్చులు తగ్గి రైతులకు మిగులు ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఆదాయంతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని చెబుతూ రైతులు సహజ సాగు పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు. జిల్లా హార్టికల్చర్ అధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ కొవ్వూరు డివిజన్ పరిధిలోని నల్లజర్ల, దేవరపల్లి, చాగల్లు, నిడదవోలు మండలాల్లో 9 బ్లాక్‌లలో సుమారు 525 ఎకరాల్లో పామాయిల్ సాగుకు రైతులు ముందుకు వచ్చినట్లు తెలిపారు. రైతులకు సాంకేతిక సహాయం అందించడంతో పాటు పంట కోత అనంతరం కంపెనీ ద్వారా దిగుబడిని కొనుగోలు చేసే ఏర్పాట్లు ఉన్నాయని చెప్పారు. అదే విధంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ఎన్ఎంఈఓపీ పథకం కింద సబ్సిడీ అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముగ్గురు లబ్ధిదార రైతులకు యూనిట్లను కలెక్టర్ కీర్తి చేకూరి అందజేశారు. రైతులతో సమావేశం అనంతరం కలెక్టర్ పామాయిల్ మొక్క నాటి ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ దుర్గేష్, జిల్లా ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జున రావు, త్రీ ఎఫ్ పామ్ ఆయిల్ కంపెనీ జీఎం విజయప్రసాద్, ఏరియా మేనేజర్ సూర్యారావు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చందా సత్రం అభివృద్ధికి కోటిన్నర నిధులు

- మొదటి పేజీ తరువాయి 14 కమిటీలను విజయవంతంగా ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార కార్యక్రమాలను పూర్తి చేయడం చారిత్రాత్మకమని అన్నారు. మూడు పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీల మధ్య సమన్వయం సాధించడం చిన్న విషయం కాదని, కూటమి నాయకులు, కార్యకర్తల సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. చందా సత్రం చైర్మన్‌గా నిమ్మలపూడి గోవింద్ పేరును ప్రతిపాదించినప్పటికీ ఆయన పదవి కంటే పార్టీ సేవ గొప్పదని భావించి తప్పుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పార్టీకి అంకిత భాగంతో పనిచేసే పెంటపాటి సుభాష్‌ను చైర్మన్‌గా ఎంపిక చేసినట్లు చెప్పారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని చందా సత్రం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వాసు వెల్లడించారు. చందా సత్రం పునరుద్ధరణ కోసం రూ.2 కోట్ల ప్రతిపాదనలు పంపగా అందులో రూ.1.5 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్లు పూర్తయ్యాయని, ఇప్పటికే కాంట్రాక్టర్‌కు వర్క్ ఆర్డర్ జారీ చేసినట్లు వెల్లడించారు. వారం రోజుల్లో అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయన్నారు. గత రెండు సంవత్సరాల్లో సీఎస్ఆర్ నిధుల రూపంలో రూ.7 కోట్లు సమకూర్చినట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతోనే దాతలు ముందుకు వస్తున్నారని, ప్రజల డబ్బు ప్రజల అభివృద్ధికే వినియోగమవుతుందనే నమ్మకం ఏర్పడిందన్నారు. కమిటీ సభ్యులు ప్రతి రూపాయికి జవాబుదారులుగా వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల అభివృద్ధిపై కూడా ఎమ్మెల్యే వాసు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మార్కండేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అలాగే జాంపేట శివాలయంలో శిథిలావస్థలో ఉన్న విగ్రహాల పునఃప్రతిష్ఠకు కంచి పీఠాధిపతుల అనుమతులతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జూలై 8న శోభాయాత్ర మధ్య విగ్రహాల పునఃప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే అన్నారు. జూన్ 12న కొత్త వితంతు పెన్షన్ల మంజూరు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వ్యాపారుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరైనా వేధింపులకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. నూతన చైర్మన్ పెంటపాటి సుభాష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 200 సంవత్సరాల చరిత్ర కలిగిన చందా సత్రాన్ని మరింత అభివృద్ధి చేసి రానున్న పుష్కరాల్లో లక్షలాది యాత్రికులకు సేవలు అందించేలా కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే వాసు మార్గదర్శకత్వంలో చందా సత్రాన్ని రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలబెడతామన్నారు. అంతకు ముందు ఛైర్మన్ గా పెంటపాటి సుభాష్, డైరెక్టర్లుగా హీరాచంద్ జైన్, కొత్త మైతిలి, అల్లాటి అప్పారావు, ముత్యా వీర వెంకట సత్యనారాయణ, సప్పా వెంకటరమణ, అతవ లక్ష్మీ పావని, వడిసల లక్ష్మి, తక్కసిల పూర్ణ చంద్రరావు, దబ్బాడ హేమలత, కోట రమాదేవి ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శెట్టిబలిజ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, యిన్నమూరి దీపు, శెట్టి జగదీష్, అత్తి సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, యర్రా వేణు గోపాల రాయుడు, వై శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఏలూరు/నూజివీడు, మే 19(మనసులో మాట).. నూజివీడు డాక్టరు బి.ఆర్. అంబేద్కరు సెంటరు వద్ద మంగళవారం బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,

దళితుల సంస్కరణ సభకు మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో దళితులను అన్యాయంగా బలితీసుకున్నారని, వారిని స్మరించుకుంటూ సంస్కరణ సభను మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఫ్ల కార్డులు ధరించి, కొవ్వొత్తులు వెలిగించి స్మరించుకుంటూ, ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దళితులు చరిత్రలో చీకటి మాసం అని డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ పాదాలు సాక్షిగా గత వైసిపి ప్రభుత్వంలో అన్యాయంగా బలి అయిన దళిత సోదరులను స్మరించుకుంటూ సంస్కరణ సభ లో ఎక్కువమంది పాల్గొనటం వారి అరాచరాలకు పరాకాష్టన్నారు. ఆదర్శ ఆసుపత్రిగా పేరుగాంచిన నర్సీపట్నం ఆసుపత్రిలో 70 ఏళ్ళ వయస్సులో సేవలు అందించి ఎంతో మంచి వైద్యునిగా పేరు తెచ్చుకున్న దళిత డాక్టరు సుధాకర్ ను అత్యంత దయనీయ స్థితిలో మానసికంగా వేధించి బలి తీసుకున్నారని అన్నారు. అర్ధరాత్రి 26 ఏళ్ల దళిత యువకుడు వీధి సుబ్రమణ్యం చనిపోయాడంటూ వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు ఆ యువకుడి శవాన్ని తీసుకువచ్చి కుటుంబానికి డోర్ డెలివరీ చేశారని అన్నారు. పోస్టుమార్టంలో అతని ఒంటిపై 31 చోట్ల బలమైన దెబ్బలు తగిలినట్లు, దారుణంగా హింసించి చంపినట్టు తెలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నా ఎస్సీ,ఎస్టీ అన్న వైసీపీ నైజం బయటి పడిందని, వారి డిఎన్ఏ అందరికీ తెలిసిందని అన్నారు. అధికార పార్టీ తప్పు చేస్తే విమర్శించాలని, ఎత్తిచూపాలని కాని అసత్య విమర్శలు చేస్తే ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. రెండు రోజులు క్రితం వైసీపీ ముఖ్య నాయకులు కూటమి నాయకులు ఇండ్లకు వెళ్ళి 2029 అధికారంలోకి వస్తాము మీ అంతు చూస్తాము అంటున్నారని, వైసిపీ వారు ఈ జన్మలో అధికారంలోకి రావటం కల అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో మన ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళ్ళుతుందని అన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, వారిని నరకయాతనకు గురిచేశారని ఆరోపించారు. ఎస్సీలు సంక్షేమం, హక్కులు పరిరక్షణ పేరుతో గత పాలకులు మోసగించారని, ఆ పార్టీ పాలనలో అణగారిన వర్గాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోగా వారిని అణచివేసే ప్రయత్నాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు పేరుతో ఎస్సీలకు అందాల్సిన లబ్ధిని గత పాలకులు దారి మళ్లించారని, అభివృద్ధిని అటకెక్కించారని అన్నారు.ఎన్డీయే ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతికి, సమగ్ర సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రతిపక్షం హోదా లేకుండా కేవలం 11 సీట్లకే పరిమితమై పాఠాలు నేర్చుకోవడం మానివేసి, సిగ్గులేకుండా అవాకులు, చవాకులు ప్రేలుతున్నారని అన్నారు.

అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై ఆకస్మిక తనిఖీలు

- పొక్లైన్, ట్రాక్టర్లు స్వాధీనం - అక్రమ త్రవ్వకాలపై కఠిన చర్యలు - జిల్లా గనుల శాఖ అధికారీ డీ ఫణి భూషణ్ రెడ్డి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: తూర్పు గోదావరి జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, వారి కార్యాలయ క్షేత్ర స్థాయి సిబ్బంది జిల్లాలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోని మోరంపూడి గ్రామంలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించి అధికారులు తనిఖీలు చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబరు 96/3లో ఉన్న భూమి మంగతాయారు, ఎం దేవి మౌనికలకు చెందిన జిరాయితీ భూమిగా గుర్తించిన అధికారులు, అక్కడ జరుగుతున్న త్రవ్వకాలు అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ త్రవ్వకాలుగా నిర్ధారించారు. ఈ సందర్భంగా అక్రమ గ్రావెల్ త్రవ్వకాలలో వినియోగిస్తున్న ఒక టాటా హిటాచీ పొక్లైన్ యంత్రాన్ని, అలాగే అక్రమ గ్రావెల్ రవాణాలో పాల్గొంటున్న రెండు ట్రాక్టర్లను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా గ్రావెల్ త్రవ్వకాలు నిర్వహించడం ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా ఖనిజ నియమావళి 1966 ఉల్లంఘన కిందికి వస్తుందని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో పొక్లైన్ యంత్రం, ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకునే వరకు స్థానిక రెవెన్యూ శాఖ అధికారుల సంరక్షణకు అప్పగించామన్నారు. ఈ తనిఖీలలో జిల్లా గనుల శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ డీ జ్యోతిర్మయి, టెక్నికల్ అసిస్టెంట్లు పీ శైలజ, కే మనీషా, రెవెన్యూ శాఖకు చెందిన కేవీ ప్రసాద్ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్), ఎం గోపి (వీఆర్ఓ), ఎన్ శివ (గ్రామ సర్వేయర్), జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా త్రవ్వకాలు నిర్వహిస్తున్న ప్రాంతాలలో ఇకపై కూడా ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని, అక్రమ త్రవ్వకాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదే విధంగా అక్రమంగా తరలించిన గ్రావెల్ లేదా మట్టితో స్థలాలు నింపిన సందర్భాలలో, వినియోగించిన గ్రావెల్ లేదా మట్టికి సంబంధించి ప్రభుత్వానికి సీనరేజ్ చెల్లించిన ధృవీకరణ పత్రాలు చూపించని పక్షంలో ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా ఖనిజ నియమావళి 1966 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

టిప్పర్ల పై కవర్స్ లేకపోవడంపై

ఎమ్మెల్యే బత్తుల తీవ్ర ఆగ్రహం

- పరిమితికి మించి హై స్పీడ్ , ఓవర్ లోడ్ తో వెళుతున్న పలు వాహనాలను నేరుగా ఆపి తనిఖీలు
- టిప్పర్ల నుండి రోడ్లపై ఇసుక, మట్టి జారిపడడంపై డ్రైవర్లకు, ఓనర్లకు తీవ్ర హెచ్చరిక
- నియోజకవర్గంలో పలు ప్రాంతల్లో ఆకస్మిక పర్యటనలు
- ప్రమాదాలు నివారించాలంటే కఠిన చర్యలు తప్పనిసరి అని అధికారులకు ఆదేశాలు

తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి
రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19:
రాజానగరం నియోజకవర్గ పరిధిలో ఇటీవల రోడ్లపై టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు నుండి అధిక లోడు ద్వారా ఇసుక, మట్టి ఇతర మెటీరియల్స్ జారిపడి పలు ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా నివారణ చర్యల్లో భాగంగా నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ సుడిగాలి పర్యటన చేశారు. టిప్పర్లపై కవర్స్ లేకుండా హై స్పీడ్, ఓవర్ లోడ్ తో వెళుతున్న పలు వాహనాలను నేరుగా ఆపి, డ్రైవర్లను మందలించి, ఓనర్స్ తో ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి ఓవర్ లోడ్ ఉండకూడదని హెచ్చరించారు. అలానే జనావాసాల మధ్య వెళుతున్నప్పుడు స్పీడ్ కంట్రోల్ లో ఉండాలన్నారు. ప్రతీ వాహనానికి తప్పని సరిగా టార్పాల్ తో పూర్తిగా కవర్ చేసి వెళ్లాలని, లేనిపక్షంలో అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. తదనంతరం సంబంధిత మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి నియోజకవర్గంలో టిప్పర్లు గాని, లారీలు గాని, ట్రాక్టర్ లు గానీ, వ్యాన్ లు గానీ, హై స్పీడ్ తో వెళ్తున్నా, ఓవర్ లోడ్ తో వెళ్తున్నా, వాహనంపై టార్పాల్ తో పూర్తిగా కవర్ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ ఇచ్చారు.

ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళిగా పలివెలలో కొవ్వొత్తుల ర్యాలీ

- మొదటి పేజీ తరువాయి వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుబ్రమణ్యం హత్య జరిగి నేటికీ నాలుగేళ్లు గడిచాయని, నాటి వైకాపా పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయన్నారు. సుబ్రమణ్యంను హత్య చేసి, డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును వైకాపా అధినేత జగన్ కాపాడుతున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో వీధి సుబ్రహ్మణ్యం హత్య, డాక్టర్ సుధాకర్ మరణానికి కారణమయ్యేలా వేధింపులు జరిగాయన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య తదితర అనేక సంక్షేమ పథకాలను సైతం రద్దు చేయడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరిగి సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నామన్నారు. అనంతరం కొవ్వొత్తులను వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు వర్తక సంఘ సభ్యులకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ తిలక్ కౌన్సిలింగ్

జగ్గంపేట (మనసులో మాట) మే 19 హెల్మెట్ ధారణ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ,ఇన్సూరెన్స్ మరియు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ వాహనాన్ని నడపాలని, ఆటో డ్రైవర్లు ప్రయాణీకుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని , మహిళా బ్యాగ్ దొంగల ముఠా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనీ మహిళల పట్ల గౌరవం గా ప్రవర్తించాలని శాంతి భద్రతలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు, జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు మరియు సిబ్బంది సభ్యులు మన ఏరియా కు వచ్చిన, బస్సు లో ఎక్కిన పాల్గొన్నారు.

కోటనందూరు పోలీస్ ఠాణా లో "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర"

కోటనందూరు(మనసు లో మాట)మే19 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం ఈరోజు ఉదయం కోటనందూరు పోలీస్ స్టేషన్ వద్ద పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పోలీసు అధికారులు సూచించారు.

ఉపాధి పనులు కల్పించాలని వినతి

- అవినీతి ఆరోపణలున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించి కొత్త వారిని నియమించాలని డిమాండ్

పిఠాపురం, (మనసులో మాట)మే 19: తమకు వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలని పిఠాపురం మండలం బి.కొత్తూరు గ్రామ ఉపాధి హామీ శ్రామికులు మంగళవారం పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు. గ్రామ కూలీలు తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో బి.కొత్తూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌పై అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అయితే గత ప్రభుత్వంలోని కొందరు నాయకుల అండదండలతో సదరు వ్యక్తి మళ్లీ విధుల్లోకి చేరి నిధులు దుర్వినియోగం చేశారని కూలీలు ఆరోపించారు.దీనిపై గ్రామస్తులంతా కలిసి ఫిర్యాదు చేయగా, అధికారులు గ్రామసభ నిర్వహించి విచారణ అధికారి నివేదిక ఆధారంగా సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌ను పక్కన పెట్టారు. అప్పటి నుండి పక్క గ్రామమైన పి.తిమ్మాపురం ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే గత ఒక సంవత్సర కాలం నుండి తమ గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై గతంలోనూ, ప్రస్తుత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని, పనులు లేక జీవనోపాధి కోల్పోయి పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని శ్రామికులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, అవినీతి ఆరోపణలు ఉన్న పాత ఫీల్డ్ అసిస్టెంట్‌ను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. కొత్త ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించి తమకు వెంటనే ఉపాధి పనులు మొదలుపెట్టాలని బి.కొత్తూరు గ్రామ ఉపాధి హామీ శ్రామికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బి కొత్తూరు గ్రామ ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు

స్వర్ణకారుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..

పిఠాపురం, (మనసులో మాట)మే 19: స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పిఠాపురం పట్టణ స్వర్ణకార సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప ముఖ్యమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్‌కు అందజేయాల్సిందిగా కోరుతూ జనసేన పట్టణ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మి రమణారావుకు మంగళవారం అందజేశారు. సంఘం అధ్యక్షుడు వరదా సత్తిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఒక సంవత్సరం పాటు బంగారం కొనవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రకటన వల్ల స్వర్ణ కార్మికులకు తీరని నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వరుస సంక్షోభాలతో కుదేలైన తమ కుటుంబాలు ఈ నిర్ణయం వల్ల మరింత ఇబ్బందుల్లో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వర్ణ కార్మికుల జీవితాలను కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని వరదా సత్తిబాబు డిమాండ్ చేశారు.దీనిపై జనసేన పట్టణ ఇన్‌ఛార్జ్ చిక్కాల వరలక్ష్మి రమణారావు స్పందిస్తూ.. స్వర్ణకారుల విజ్ఞప్తిని, వారి సమస్యలను తక్షణమే కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రతినిధులు నకుల లోవరాజు, మదరపు సంతోష్ కుమార్, వంపోలు జయకృష్ణ, అమీర్ భాష ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

- నేటి తరం నాయకులకు ఆయన జీవనశైలి స్ఫూర్తిదాయకం

పిఠాపురం, (మనసులోమాట) మే 19: స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పిఠాపురం లోని జగ్గయ్య చెరువు ప్రాంతంలో సీఐటీయు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయు నాయకుడు వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత ప్రజాసంఘాల నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేద ప్రజల హక్కుల కోసం, కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న కాలంలో కూడా సైకిల్‌పై వెళ్లిన నిరాడంబరుడని, ఆయన ఆదర్శవంతమైన జీవనశైలి నేటి తరం నాయకులకు స్ఫూర్తిప్రదాత అని పేర్కొన్నారు. వేసవి తాపానికి గురవుతున్న బాటసారులకు, కార్మికులకు ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాజు, విశ్వనాథం, ఎన్ సూర్యనారాయణ, శ్రీకాంత్, బాలిపల్లి రాంబాబు, డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికలకు పోక్సో చట్టంపై అవగాహన

పిఠాపురం , (మనసులో మాట)మే 19: గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో కౌమార బాలబాలికల కోసం కిషోరి వికాసం వేసవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో మోకా శ్రీకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం దేవకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాలికల భద్రత, సురక్షిత మరియు అసురక్షిత స్పర్శల మధ్య తేడాలపై అవగాహన కల్పించారు.సదస్సులో కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ, బాలలపై లైంగిక వేధింపులు లేదా అనుచిత ప్రవర్తనకు పాల్పడే వారిపై పోక్సో చట్టం ద్వారా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పాలని లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. కిషోరి వికాసం ద్వారా బాలికల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతతో పాటు స్వీయ రక్షణపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.అనంతరం సూపర్‌వైజర్ ఎం దేవకుమారి మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలు బాలికల్లో అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో బాలికలు ఇలాంటి సదస్సులలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాలబాలికలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పిఠాపురం క్రీడాకారిణుల హవా

పిఠాపురం, (మనసులో మాట) మే 19: విశాఖపట్నం జిల్లా గాజువాక ఇండోర్ స్టేడియంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లీగ్ అండర్-19 బాలికల బాక్సింగ్ పోటీలలో పిఠాపురం బాక్సర్లు రెండు పతకాలు సాధించారు. పిఠాపురానికి చెందిన జె ఐశ్వర్య సూర్య దీపిక రజత పతకం సాధించగా, పి నిర్మల కాంస్య పతకం కైవసం చేసుకుంది.రాష్ట్రస్థాయిలో రాణించి పతకాలు సాధించిన క్రీడాకారిణులను కాకినాడ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వి సతీష్ కుమార్, కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు కె కృపారావు ప్రత్యేకంగా అభినందించినట్లు కోచ్ పి లక్ష్మణరావు తెలిపారు. ఈ క్రీడాకారిణులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 19 : కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పలువురు వార్తలు పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ లోని ఉల్లిపాయలు మార్కెట్ ఆఫీస్ వద్ద చల్లా చంద్రరావు అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. తులత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు సిరపరపు రంగారావు, బంకురు నాగేశ్వరరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ పితామహుడు పుచ్చలపల్లి సుందరయ్య 1903 మే ఒకటో తేదీన కృష్ణాజిల్లా అలగానిపాడు గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించారని తెలిపారు. 17వ సంవత్సరం నుండి ఉద్యమాల్లోనూ పోరాటాలోను పాల్గొన్న వ్యక్తి సుందరయ్య అని, తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని కృషిచేసిన వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. దేశ ప్రధానమంత్రి మోడీ పొదుపు మాట్లాడుతున్నారని, నాడే సుందరయ్య సైకిల్ పై పార్లమెంటుకి, శాసనసభకు వెళ్లే వారని గుర్తు చేశారు. హైదరాబాదులో మీటింగ్లో సంవత్సరం పాటు బంగారం కొనొద్దని, మోటార్ సైకిల్ తొక్కొద్దని విదేశాల్లో వివాహం చేసుకోవద్దని, ప్రకృతి వ్యవసాయం చేయమని సాదాసీదాగా ఉండమని చెప్పటం హాస్యస్పదంగా ఉన్నదని ఒకపక్క గ్యాస్ ధరలు, పెట్రోలు డీజిల్ ధరలు పెరిగాయని ఈ ప్రభావంతో నిత్యాసర వస్తువులు ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని వారు వాపోయారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరక వెంకట్రావు. సిరపు గణేష్. సిరుపు మహేష్. వెన్నెల శ్రీను .సలుమూరి సత్యనారాయణ. దొర్లు సీతయ్య. గొర్లు రమేష్. కొల్లి సాయి, అచ్యుతరావు, పెనగంటి దుర్గా. బర్ల బాలాజీ .గంటా అబ్బులు. కొట నాగేంద్ర, రమేష్. కొత్తల పండు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం హత్యకు నాలుగేళ్లు

- ఎస్సీ, ఎస్టీలను దూరం చేసేలా వైసీపీ ప్రచారం - వైసీపీ ప్రచారం నమ్మే పరిస్థితి లేదు

- 40% ఓట్ బ్యాంక్ - అన్యాయం జరిగితే చర్యలు

- మినీ మహానాడు నిర్వహణపై స్పష్టతనిస్తాం - టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జీ

తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 19 : వైసీపీ ప్రభుత్వంలో సుబ్రహ్మణ్యం హత్య జరిగి నేటికీ నాలుగేళ్లు కావస్తుందని, ఎస్సీలు నడు అణచివేతకు గురయ్యారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జీ తెలిపారు. మంగళవారం తాడేపల్లిగూడెం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలను పార్టీకి దూరం చేసే విధంగా వైసీపీ ప్రచారం ఉందన్నారు. వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆయా సామాజిక వర్గాలకు చెందిన ఎంతోమంది ప్రజాప్రతినిధులు ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తున్న పరిస్థితి ఉందన్నారు.

మినీ మహానాడు నిర్వహణపై స్పష్టతనిస్తాం : తాడేపల్లిగూడెంలో ఈనెల 22వ తేదీన నిర్వహించనున్న మినీ మహానాడు పై త్వరలో స్పష్టతనిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు సీఎం చంద్రబాబు పొదుపు చర్యలు చేపట్టారన్నారు. ఈ క్రమంలోనే క్లస్టర్ల వారీగా జూమ్ కాన్ఫరెన్స్ లు, స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. దీనిలో ఉన్న ఇబ్బందులను పార్టీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నియోజకవర్గానికి ఒక చోట నిర్వహించాలా ? లేదా టౌన్, మండలాలకు వేర్వేరుగా నిర్వహించాలా ? అనే దానిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆ విషయాన్ని త్వరలోనే మీడియాకు, పార్టీ శ్రేణులకు వెల్లడిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంధన ధరలను పెంచాల్సి వచ్చిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేదన్నారు. వెసులుబాటు ఉన్న వారు ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ పెంటపాడు మండల పార్టీ అధ్యక్షుడు పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పిడి రమేష్, గంధం సతీష్, ఎరుబండి సతీష్, దాట్ల జగన్నాథరాజు తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సేవలు దేశానికే ఆదర్శం

- సిపిఎం. శ్రీనివాస్

సామర్లకోట (మనసులో మాట) మే 19; దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పోరాటాలు సేవలు యావత్ భారతదేశానికి ఆదర్శమని సామర్లకోట సిపిఎం పట్టణ కార్యదర్శి బాలం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సామర్లకోటలో పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. పుచ్చలపల్లి సుందరయ్య తన యావదాస్తిని ప్రజల కోసం త్యాగం చేశారని, వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించడం ద్వారా ప్రజలకు రైతులకు మధ్య వారిదిగా నిలిచారని, పార్లమెంట్ సైకిల్ పై వెళ్లిన ఏకైక నేత సుందరయ్య మాత్రమే అన్నారు. ప్రజల కోసం ప్రగతి కోసం నిరంతర పోరాటం సాగించిన పుచ్చలపల్లి పోరాటాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు కరణం ప్రసాదరావు, బలం హరిబాబు,కొత్తురి తులసీదాస్, కరణం సత్యనారాయణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభించిన కొత్త భైరవకృష్ణ

జగ్గంపేట (మనసులో మాట) మే 19.. భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడుతున్న వేళ స్థానిక గుర్రంపాలెం రోడ్, బాలాజీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ కొత్త భైరవకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత చలివేంద్రం ఘనంగా ప్రారంభమైంది.మొదటి రోజు కార్యక్రమం అత్యంత ఘనంగా, క్రమశిక్షణతో ప్రారంభమైంది.స్థానిక బాలాజీ కాంప్లెక్స్ గుర్రంపాలెం రోడ్‌లో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో వందలాది మంది బాటసారులు, కూలీలు, వాహనదారులు ఉచిత మజ్జిగ సేవించి ఉపశమనం పొందారు.బాలాజీ గెలాక్సీ రైస్" బ్రాండ్‌తో సేవా కార్యక్రమాల్లో ముందున్న బాలాజీ గ్రూప్, సమాజం పట్ల తమ బాధ్యతను మరోసారి చాటుకుంది.ఈ సందర్భంగా కొత్త భైరవకృష్ణ మాట్లాడుతూ ఈ ఎండలు సామాన్య ప్రజలకు చాలా కష్టంగా ఉన్నాయి. ఒక్క గ్లాసు మజ్జిగ వారికి ఎంతో ఊరటనిస్తుంది. ఇది మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. ఈ వేసవి కాలం అంతా మా చలివేంద్రం నిరంతరాయంగా సేవలందిస్తుంది. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి నగరంలోని ప్రతి కూడలిలో ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని నా విజ్ఞప్తి మానవసేవే మాధవసేవ అని అన్నారు.కార్యక్రమం చాలా పారదర్శకంగా, ఎటువంటి హడావిడి లేకుండా గౌరవప్రదంగా జరిగింది. ఉచిత మజ్జిగ అందుకున్న ప్రజలు సంస్థ సేవా దృక్పథాన్ని, నిర్వాహకుల సహృదయతను కొనియాడారు.ఈ మహత్తర కార్యక్రమం వేసవి తీవ్రత తగ్గే వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

సమాజానికి, విద్యార్థులకు,పరిశోధకులకు, గ్రంథాలయాలు, ఉపయోగపడతాయి

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ సాయిబాబా రాజు

కొత్తపేట(మనసులో మాట) మే 18.. ఆత్రేయపురం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు భాగంగా మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ భూపతి రాజు ఈశ్వర్రాజువర్మ (సాయిబాబా రాజు) సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు, విద్యార్థులకు, సమాజానికి,శాస్త్రవేత్తలకి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గ్రంథాలయాల్లో వివిధ పాఠశాల విద్యార్థులు పుస్తక పఠనం చేయడం పరిశీలించారు. విద్యార్థులకు యోగ తరగతులు నిర్వహించాలని సూచించారు. వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ విశ్రాంత ఉద్యోగి అల్లు రామకృష్ణ నీతి కథలు వ్యక్తిత్వ వికాసం గురించి తెలియజేసినారు. ఎం రమేష్ వైట్ బోర్డుపై భారతదేశ చిత్రపటం వేసి భౌగోళిక అంశాలు వివరించారు.19 రోజులు జరిగిన తరగతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదరంగం, చిత్రలేఖనం, జనరల్ నాలెడ్జ్, నీతి కథలు నేర్చుకోవడం జరిగిందని విద్యార్థులు తెలియజేసినారు. విద్యార్థులందరూ ఈ వేసవి శిబిరాన్ని ఉపయోగించుకుని క్రమశిక్షణ, మరిన్ని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని తెలియజేసినారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు టిడిపి ఇంచార్జ్ జి. అమూల్య మాట్లాడుతూ మనలో ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీ యడానికి ఈ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి ఈ గ్రంథాలయాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాలు ఇంకా ఎక్కువమంది విద్యార్థులు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వృక్షమిత్ర అవార్డు గ్రహీత వేగేశ్న వరప్రసాద్ రాజు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు జి వి హెచ్ కె వర్మ, రిసోర్స్ పర్సన్లు , చిప్పాడ సత్యనారాయణ . గ్రంథాలయ అధికారి టి. నమశ్శివాయ పాల్గొన్నారు.

మత్స్యకారులకు వేట నిషేధ భృతిని అందించిన ఎమ్మెల్యే దివ్య



తుని (మనసులో మాట) మే 19 మత్స్యకారుల ఆర్థిక ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.చేపల వేట నిషేధ కాలంలో ఉపాధి కరువైన గంగపుత్రుల కోసం కూటమి ప్రభుత్వం మత్స్య కారుల సేవలో.. పథకం ద్వారా ఆర్థిక చేయూతలో భాగంగా ఇవాళ కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో నిషేధ భృతి పంపిణి కార్యక్రమం జరిగింది.తొండంగి మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య హాజరయ్యారు.తుని ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ సిహెచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో తొండంగి మండలంలోని 2547 మంది మత్స్య కారులకు వేట నిషేధ భృతి కింద ఒక్కొక్కరికీ 20 వేలు చొప్పున మొత్తం 5 కోట్ల 79 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే యనమల దివ్య మత్స్య కారులకు అందజేసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపల వేట విరామ సమయంలో భృతి అందచేయడంతో పాటు గంగపుత్రుల సంక్షేమం కోసం అనేక రాయితీలను అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో చొక్కా కాశీ, చొక్కా మహంకాళి,బడే మంగ, చొక్కా జగన్నాధం,కోడా రమణ,ముత్తి మహేష్, ఎరిపల్లి కాశీ రావు, బెరుకు అప్పలరాజు, గరికిన లోవ రాజు,తిత్తి ఏడుకొండలు, చవ్వాకుల దేవుడు, చొక్కా మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లి లో కిషోరి వికాసం వేసవి శిక్షణా తరగతులు

- నిర్వహించిన ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ

జగ్గంపేట (మనసులో మాట) మే 19.. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ సచివాలయంలో కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో 45 మంది కిశోర బాలికలు మరియు బాలురు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ పూర్ణిమ పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం 2012, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస నుండి మహిళల రక్షణ చట్టం 2005, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, మంచి స్పర్శ చెడు స్పర్శ అంశాలపై వివరించారు.కిశోర బాలబాలికల భద్రత, హక్కులు, చట్టాలపై చైతన్యం కల్పించడమే కిషోరి వికాసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సిడిపిఓ పూర్ణిమ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ శ్రీనివాస్, సూపర్వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి దుర్గ, మహిళా పోలీసులు ప్రియాంక, అహ్మద్ ఉన్నిషా, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గ భవాని, విఒఎలు కాంతమ్మ, వీరగౌరీ, అంగన్వాడీకార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కృషి తో పుంత రోడ్లకు మహర్దశ

కాకినాడ (మనసులో మా మే 19.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సన్న, చిన్నకార రైతులు పండించిన ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కలిగించే దిశగా పుంత రోడ్లను అభివృద్ధి చేయడం పట్ల రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రమణయ్యపేట లో మంగళవారం జరిగిన కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పల్లెలను అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో పంచాయతీరాజ్ శాఖను తీసుకున్న పవన్ కళ్యాణ్ ఆ శాఖను దేశానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను సమర్థవంతంగా వినియోగించడంతో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానానికి చేరిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఆ దిశగా గ్రామస్తులు నేరుగా గ్రామసభ లో పాల్గొని గ్రామానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే విధంగా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి తొలి అడుగు వేశారని అన్నారు. దేశంలోనే మొదటిసారి 13326 పంచాయతీలలో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీలలో ప్రజలు తీర్మానించిన పనులనే చేపట్టి ప్రజాబీష్టానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో వేసవికాలంలో మూగజీవుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్టెలు, వర్షాకాలంలో పశువుల రక్షణకై షెడ్లను నిర్మించడం జరిగిందన్నారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాలలో రోడ్ల అభివృద్ధి సాగునీటి తటాకాలు, చెక్ డాములు, సిమెంట్ రోడ్లు, మ్యాజిక్ డ్రైన్లు , మంచినీటి ట్యాంకులు ఇలా పలు అభివృద్ధి పనులను చేపట్టారన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా పవన్ కళ్యాణ్ ఈ పథకం ద్వారా వివిధ రకాల పనులు చేపట్టారని అన్నారు. 2026 -27 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రజల విజ్ఞప్తి మేరకు పదివేల కిలోమీటర్ల మేర సన్న, చిన్నకార రైతుల సౌలభ్యం కోసం రహదారి సౌకర్యం కల్పించడం అభినందనీయమని అడబాల తెలిపారు.

ధరల గురించి మాట్లాడే హక్కు వైసిపికి లేదు

- రెడ్డి అప్పలనాయుడు

ఏలూరు, మే 19(మనసులో మాట).. వైసిపి నాయకులు ఏ సమయంలో ఏ అంశంపై నిరసనలు తెలియజేయాలో కనీస రాజకీయ అవగాహన కూడా కోల్పోయారని జనసేన ఏలూరు ఇన్చార్జిరెడ్డి అప్పలనాయుడు విమర్శించారు. మంగళవారం ఏలూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న తొలి రెండేళ్లలోనే పెట్రోల్ డీజిల్ ధరలపై సుమారు 31 రూపాయి వరకు భారం పెంచి ప్రజలపై అదనపు భారాన్ని మోపారని ఆరోపించారు. అలాగే రోడ్డు సెస్ పేరుతో లీటరుకు రూపాయి అదనపు భారం విధించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు పెట్రోల్ డీజిల్ పై పన్నులు తగ్గించి ప్రజలకు ఊరటను కల్పించినప్పటికీ, అప్పటి ఆంధ్రప్రదేశ్ లో వైకాపా ప్రభుత్వం మాత్రం ప్రజలపై భారం తగ్గించే చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు ధరలను తగ్గించిన సమయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా తగ్గించలేదని ఆరోపించారు. ప్రస్తుతం ఇంధన ధరలు, పెరుగుదల అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యంగా ఇరాన్ యుద్ధ పరిస్థితుల కారణంగా ధరలు పెరగడం సరఫరా వ్యవస్థ పై ప్రభావం పడడం వల్లే జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి సమయంలో వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం తగదని, ప్రజా సమస్యల పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూడడం సరికాదని విమర్శించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఆందోళన చేపడితే ప్రజలే తగిన సమాధానం చెబుతారని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాష్ట్రంలో వైసిపి చేపడుతున్న నిరసనలు ప్రజాప్రయోజనాలు కోసం కాకుండా, వైసిపి పార్టీ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగమేనని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు ధరల పెరుగుదలపై నిరసనలకు పిలుపునివ్వడం, రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అప్పలనాయుడు విమర్శించారు. 2019 నుండి 2024 మధ్యకాలంలో పలుమార్లు ఇంధన ధరలు పెరిగినప్పుడు స్పందించని వైసీపీ కీ, ఇప్పుడు ధరల అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో చోటు చేసుకున్న ధరల మార్పులు రాష్ట్ర ప్రభుత్వ కారణాల వల్ల కాకుండా అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక పరిణామాల ప్రభావంతో కేంద్ర స్థాయిలో తీసుకున్న నిర్ణయాల ఫలితము అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధంలేని అంశాలపై ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రకటించడం, వైసిపి రాజకీయ దిగజారుడుతనాన్ని సూచిస్తుందని ఆరోపించారు. ప్రజా మద్దతు కోల్పోయిన నేపథ్యంలో రాజకీయ ప్రాధాన్యత కోసం అనవసర ఆందోళన చేపట్టాలని ప్రయత్నించడం, ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదన్నారు. దేశవ్యాప్తంగా ఆర్థిక సవాళ్లు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో, రాష్ట్రాన్ని స్థిరంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం దూరదృష్టితో పనిచేస్తుందని అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ సమయంలో ఆధార రహిత ఆరోపణలు, రాజకీయ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు మానుకోవాలని వైసిపి నాయకత్వానికి సూచించారు. ప్రస్తుతం ధరల పెంపు బాధాకరమైనప్పటికీ గతంలో ప్రజలపై అధిక భారం మోపిన వైసిపి నేతలు,ఇప్పుడు ధర్నాలు చేయడం సిగ్గుచేటని, సమంజసం కాదని, వైసిపి నాయకులకు నైతిక హక్కు లేదని రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు.

అత్యవసర సమయంలో అందించే ప్రథమ చికిత్స పై శిక్షణ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: ఎప్పుడైన ఎక్కడైనా అత్యవసర సమయాలలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు అందించే ప్రథమ చికిత్స పై ఇండియన్ రెడ్ క్రాస్ తూర్పు గోదావరి జిల్లా చైర్మన్ డాక్టర్ జీ తరుణ్ సూచనలతో మంగళవారం స్థానిక రెడ్ క్రాస్ భవనంలో శిక్షణ ఇచ్చారు. ఈ ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ కామిరెడ్డి వెంకట రమణ, జిల్లా కోశాధికారి డాక్టర్ జీ మహాలక్ష్మి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ అంతర్జాతీయంగా తాత్కాలికంగా అందించే చికిత్సే ప్రథమ చికిత్స అని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను పొందాలన్నారు. మనం ఎవరికైనా ప్రథమ చికిత్స చేసి కాపాడాలంటే శిక్షణ పొందిన వారి వల్లనే మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, బోను రామకృష్ణ, ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ కే ధర్మారావు, జీ గోపాలకృష్ణ, రాంబాబు, పద్మలతో పాటు సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ అనంతరం పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యశాఖ నిషేధం భృతి విడుదల...

కాకినాడ (మనసులో మాట) మే 19.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో కాకినాడ జిల్లా మత్య శాఖా ఆధ్వర్యంలో మొత్తం 4602 బోట్లు ఏన్యుమరేషన్ చేయడం జరిగినట్లు ఆ శాఖ కాకినాడ జిల్లా ఉన్నదాధికారు మంగళవారం తెలిపారు.మత్య శాఖా ఆధ్వర్యంలో జరిపిన సర్వే లో మేకనైజ్డ్ బోట్లు 387, మోటరైజుడ్ బోట్లు 3826, సాంప్రదాయ ఇంజన్ లేని బోట్లు 389, ఈ బోట్ల మీద సిబ్బందిని ఎన్యుమరేషన్ చేయగా 27,070 మంది వచ్చినట్లు తెలిపారు . ఇందు సిక్స్ స్టెప్ వాలిడేషన్ చేసిన తర్వాత 24,930 మంది అర్హత గల లబ్ధిదారులకు సముద్రంలో వేట నిషేధం కాలములో ప్రభుత్వం మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ. 20 వేలు చొప్పున మొత్తం 49 కోట్ల 86 లక్షల రూపాయలు వేట నిషేధభృతిగా ప్రభుత్వం అందిస్తుందని ఆ శాఖా తెలిపింది. ఈ భృతి సొమ్ము సంబంధిత లబ్దిదారునీ ఖాతాలకు నేరుగా జమ చేయబడుతుందన్నారు . గత సంవత్సరం 24,769 లబ్దిదారు లకు లబ్ది చేకూరగా ఈ సంవత్సరం 24,930 మందికి లబ్ది చేకూరుతుంది. కాకినాడ జిల్లాలో నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల వివరాలుఇలా ఉన్నాయి. కాకినాడ అర్బన్ 4,600 మందికి కాకినాడ రూరల్ 5,509 మందికి ముమ్మిడివరం 5,377 మందికి తుని 2,547 మందికి పిఠాపురం 6,897 మందికి, మొత్తం కాకినాడ సముద్ర తీరం లో 24,930 ఉన్నారని కాకినాడ మత్య శాఖ మంగళవారం వెల్లడించారు. కాకినాడ జిల్లాలో మొత్తం119 కిలోమీటర్ల కోస్తా తీర ప్రాంతం కలిగి 23 లాండింగ్ సెంటర్లో 51 మత్స్యకార గ్రామలలో ప్రజలు జీవనోపాధి పొందుచున్నారు. 2025 -26 సంవత్సరంలో 4,578 బోట్లు 91.48 లక్షల లీటర్ల డీజిల్ సబ్సిడీపై వినియోగించు కొనుట జరిగినది. ఆయిల్ సబ్సిడీ కింద ప్రభుత్వం రూ 8.23 కోట్ల రూపాయలు ఇవ్వడ మైనది.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులకు డి ఆర్ డి ఏ వారి సహకారంతో ఇంజన్లు వలలు బోట్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు సబ్సిడీపై అందించడం జరిగినది. ఇందుకు గాను 2025-26 సంవత్సరమునకు రూ 1.13 కోట్ల రూపాయలు సబ్సిడీగా అందించడం జరిగింది. కోనపాపపేట లో మత్స్యకారులకు రూ 2 కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్ జీవనోపాధి పరికరములు సరఫరా చేయబడుతుంది. సముద్రం లో మత్స్యకారుల రక్షణకై ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై ట్రాన్స్ పాండర్స్ సరఫరా చేయుట జరిగినది. ఈ ట్రాన్స్ పాండర్స్ తుఫాను, ప్రకృతి వైపరీత్యాలు, మెడికల్ ఎమర్జెన్సీ నావిగేషన్ కి చాలా బాగా సహాయ పడుతుంది. సముద్రంలో జీవ వైవిధ్యం పెంపొందించుట కొరకు కాకినాడ జిల్లాలో సముద్రంలో 20 స్థలాలు ఎంపిక చేసి అచ్చట ఒక్కొక్క స్థలం వద్ద 20 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టిఫిషియల్ రీఫ్స్ ఏర్పాటు చేయుటకు అనుమతులు వచ్చియున్నవి. అలాగే తాబేలు సంరక్షణ కొరకు టెడ్ టీ ఈ డి (తురట్లే ఎక్సలుదర్ డివైస్) లు అన్ని ట్రాలింగ్ చేసే బోట్లకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కాకినాడ జిల్లా మత్యాశాఖ అధికారులు తెలిపారు.

స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

- ఎమ్మెల్యే యనమల దివ్య

తుని (మనసులో మాట) మే 19.. స్వర్ణకారులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హామీ ఇచ్చారు.బంగారం కొనుగోళ్ళు తగ్గింపు వల్ల తమ ఉపాధికి ఇబ్బందులు ఉన్నాయని ఇప్పటికే జ్యూయలరీ రంగంలో కార్పోరేట్ సంస్థలు తిష్ఠ వేసాయని ఫలితంగా తమ వృత్తి సన్నగిల్లిందని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కాకినాడ జిల్లా తుని పట్టణంలో స్వర్ణకారులు బంద్ పాటించారు. అనంతరం తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వెళ్ళిన స్వర్ణకారులు తమ సమస్యలపై ఇచ్చిన వినతి పత్రంపై ఎమ్మెల్యే యనమల దివ్య సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లంక శ్రీను, నెల్లిపూడి బ్రహ్మాజీ, గౌరోజు పల్లయ్య, లక్కోజు శ్రీను, ఉప్పరాపల్లి సత్తిబాబు, పెదపూడి వెంకట రమణ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ పనుల నాణ్యతను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఇంజనీరింగ్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించారు. తారకరామ నగర్ లో రూ. 15 లక్షలు, రూ. 28 లక్షలతో నిర్మించిన నూతన రహదారులు, వీఎల్ పురంలో రూ. 7.58 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన డ్రెయిన్ నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అభివృద్ధి పనుల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఖచ్చితంగా చెక్ చేయాలని సూచించారు. పర్యవేక్షణ చేసే ఇంజనీర్లు కూడా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. ప్రజలు సౌకర్యవంతంగా ప్రయాణించేలా.. గుంతలు లేని రహదారులను తీర్చిదిద్దడమే అత్యంత ప్రాధాన్యతాంశంగా ముందుకు వెళ్ళాలన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ లో రూ. 7.5 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే రూ. 9.9 లక్షల వ్యయంతో 13 వ వార్డు వెలుగు పార్క్ లో కాంపౌండ్ వాల్, పెయింటింగ్, జిమ్, చిన్నారుల ఆట పరికరాల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేసినట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలపగా.. వీలైనంత త్వరగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఈ పర్యటనలో ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డీఈ లోవరాజు, ఏఈ దుర్గాప్రసాద్, ఇతర ఇంజనీరింగ్, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది ఉన్నారు.

ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యం

- వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు -12 వేలకుపైగా కుక్కలకు వ్యాక్సినేషన్ పూర్తి

- నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- క్వారీ సెంటర్‌లో ఎబిసి సెంటర్ తనిఖీ -వీధి కుక్కల స్టెరిలైజేషన్‌పై సమీక్ష -ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: నగరంలో వీధి కుక్కల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. మంగళవారం క్వారీ సెంటర్‌లోని ఏబీసీ (అనిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్‌ను ఆయన స్వయంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న స్టెరిలైజేషన్, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నగర ప్రజల భద్రత కోసం ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నగరంలోని వీధి కుక్కలకు శాస్త్రీయ విధానంలో స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తూ, రేబిస్ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ అందిస్తున్నామని తెలిపారు. గతంలో గుంటూరులో చిన్నారిపై జరిగిన దాడి ఘటన తర్వాత కూటమి ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అదే తరహాలో రాజమహేంద్రవరం నగరంలో కూడా ప్రత్యేక ప్రణాళికతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. 2024 జూన్ 1 నుంచి ఇప్పటి వరకు నగర పాలక సంస్థ పరిధిలో మొత్తం 25,865 వీధి కుక్కలను గుర్తించగా, అందులో 12,126 కుక్కలకు ఇప్పటికే స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిన 3,739 కుక్కలకు త్వరితగతిన వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మే 1 నుంచి నగరంలోని అన్ని వార్డుల్లో 10 వేల డోసులతో ప్రత్యేక యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ డ్రైవ్ కొనసాగుతోందన్నారు.

ఇటీవల విశాఖపట్నంలో కూడా కుక్కల దాడి ఘటన వెలుగులోకి రావడంతో ముందస్తు జాగ్రత్తలను మరింత బలోపేతం చేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి స్పందించేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడంతో పాటు, వాటి పర్యవేక్షణ కోసం ప్రత్యేక సూపర్వైజర్‌ను కూడా నియమించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే వాసు విమర్శలు గుప్పించారు. ఐదేళ్ల పాలనలో పశు వైద్య ఆసుపత్రులను పట్టించుకోని వారు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద పెద్ద వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే సీఎస్ఆర్ నిధులతో పశు వైద్య ఆసుపత్రికి ఆధునిక పరికరాలు అందించామని చెప్పారు. "నాయకుడు సమస్య వచ్చిన తర్వాత స్పందించేవాడు కాదుడ సమస్య రాకముందే నివారించే చర్యలు తీసుకునేవాడే నిజమైన నాయకుడు" అని ఎమ్మెల్యే వాసు అన్నారు. నగర ప్రజల భద్రత విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మూగజీవాలు, ముఖ్యంగా వీధి కుక్కలు అసహజంగా ప్రవర్తించే అవకాశముందని హెచ్చరించారు. పిల్లలు కుక్కలను రెచ్చగొట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగరంలో ఎక్కడైనా వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 70939 21991 కు సమాచారం అందించాలని, అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. నాయకులు మజ్జి రాంబాబు, కొయ్యల రమణ, అగురు ధన్ రాజ్, దుత్తరపు గంగాధర్, కేబుల్ మురళి, బేసరి చిన్ని, కానేటి ప్రభు, మోతా నాగలక్ష్మి, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ఎస్సీ,ఎస్టీలపై తీవ్రదాడులు

వీధి సుబ్రహ్మణ్యం, డా.సుధాకర్ లపై జరిగిన అమానుష ఘటనలే ఇందుకు నిదర్శనం - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట(మనసులో మాట)మే19.. దళిత, బహుజన వర్గాలపై తీవ్ర దాడులు చేసి వారిని అణిచివేసిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వైసీపీ పాలనలో దళితులపై జరిగిన దాడులను గుర్తు చేశారు. మే 19వ తేదీ వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురైన రోజుగా గుర్తు చేసుకుంటూ సుబ్రహ్మణ్యం కు మంగళవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్న వీధి సుబ్రహ్మణ్యంను అతనితో తలెత్తిన చిన్న వివాదం కారణంగా ఎమ్మెల్సీ స్వయంగా సుబ్రమణ్యాన్ని హత్య చేసి, అతని మృతదేహాన్ని తీసుకుని వచ్చి సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద పడేయడమనే దారుణమైన సంఘటన ఎవ్వరూ మర్చిపోలేనిదన్నారు. సభ్య సమాజం క్షమించరాని నేరమన్నారు. ఈ ఘటన జరిగి నేటికీ నాలుగు సంవత్సరాలు అయిందని, ప్రజా ప్రతినిధిగా ఉన్న వ్యక్తి హత్య చేసి, ఇంటి దగ్గర మృతదేహాన్ని పడేసినా అతన్ని వెనకేసుకుని వస్తూ జగన్మోహన్ రెడ్డి అతనిపై ఎటువంటి చర్య తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఇంకా అతన్ని ఎమ్మెల్సీ పదవిలో కొనసాగించడం, అతన్ని పక్కన కూర్చోబెట్టుకోవడం జగన్ చేస్తున్న దారుణమైన తప్పన్నారు. వైసీపీ పాలనలో దళిత వర్గాలపై జరిగిన దారుణాలు అన్నీ ఇన్ని కావన్నారు. 2022 మే 19న వీధి సుబ్రహ్మణ్యం హత్య జరిగితే, అంతకు ఒక సంవత్సరం ముందు మే 21వ తేదీన డాక్టర్ సుధాకర్ చనిపోయేలా చేసారన్నారు. కరోనా కష్ట కాలంలో పీపీఈ కిట్లు అడిగినందుకుగాను డాక్టర్ సుధాకర్ ను రాజకీయంగా, సామాజికంగా అణచివేతకు, వేధింపులకు గురి చేశారన్నారు. వైసిపి పాలనలో దళితులు అన్ని విధాలా అణిచివేతకు గురయ్యారన్నారు. ఒకపక్క దాడులు ,మరోపక్క వారికి సంబంధించిన పథకాలు రద్దు చేయడం ద్వారా వైసిపి ఆర్థికంగా సైతం వారిని దెబ్బతీసిందన్నారు. 2014 - 19 లో చంద్రబాబు నాయుడు దళితుల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వాటన్నిటిని రద్దు చేశారన్నారు. ఆఖరికి అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని సైతం రద్దు చేయడం జరిగిందన్నారు. చివరి ఏడాది నామమాత్రంగా ఆ పథకాన్ని మొదలుపెట్టి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తీసివేసి జగనన్న విదేశీ విద్య అని పెట్టుకున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ను సైతం గౌరవించలేని విధంగా జగన్ ప్రవర్తించారన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమం కోసం ఈ సంవత్సరం బడ్జెట్లో కూటమి ప్రభుత్వం రూ.18 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు., గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు తీసుకున్న రుణాలకు సంబంధించి వేలకోట్ల సబ్సిడీని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. 2014- 19 సమయంలో ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు తీసుకున్న వెహికల్ రుణాలకు వడ్డీని రద్దు చేయడం జరిగిందన్నారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలని లక్ష్యంతో పెట్టిన ప్రీస్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించి వారికి కార్పొరేట్ విద్యను అందించడానికి కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీ అందించి యంత్ర పరికరాలు కొనుగోలుకు సబ్సిడీ అందిస్తుందన్నారు. డీఆర్డిఏ ద్వారా ఎస్సీ ఎస్టీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి డ్వాక్రా మహిళలకు 50 శాతం రాయితీతో రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. పూర్తిగా ఈ పథకాన్ని ఉచితంగా ఎస్సీ, ఎస్టీలకు అమలుచేసి,వారి విద్యుత్ వినియోగానంతరం మిగిలిన విద్యుత్ ద్వారా ఆదాయం వచ్చేలా సైతం చూస్తుందన్నారు. ఈ అంశాలన్నింటినీ దళిత యువతలోకి తీసుకువెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలంకి రవిచంద్ర, కోణాల వెంకట్రావు, పల్లి భీమారావు, పల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.

బాటసారులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

కాకినాడ (మనసులో మాట) మే 19.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాటసారులకు కూలింగ్ వాటర్ బాటిల్స్ మంగళవారం పంపిణీ చేశారు. సిహెచ్. గిరిజ,డి. శ్యాం సుందరి, ఎ.సుధామణి ఆర్థిక సహకారముతో సుమారు ఒక వెయ్యి వాటర్ బాటిల్స్ బాటసారులకు పెన్షనర్ కార్యాలయ సభ్యులచే పంపిణీ చేయడ మైనది. ఈ కార్యక్రమము లో అధ్యక్షుడు కె.పద్మనాభం, ఇబ్రహీం కె. అర్జునరావు, సీతారామ్,సిహెచ్. నరసింహారావు, ప్రసాద్ రావు, సిహెచ్. సుబ్రహ్మణ్యం, విశ్వేశ్వర రావు, అజిజుల్లా, వి.సుబ్బారావు, సాజిదా, శేషగిరి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్బిఐ ఖాతాదారులకు ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించుకోవాలి: రుద్రరాజు

రాజోలు మే 19, మనసులోమాట: దేశంలో ఉన్న బ్యాంకులలో అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ నాయకుల పిలుపు మేరకు స్టాప్ తల పెట్టిన సమ్మె ఎస్బిఐ ఖాతాదారులకు సమస్య లేకుండా ఇబ్బందులు లేకుండా పరిష్కరించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం లక్కవరం గ్రామంలో విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ ఎస్బిఐ ఉద్యోగులు16 అంశములూ పరిష్కరించాలని ఈనెల 25, 26 వ తేదీ సోమవారం, మంగళవారం బ్యాంకులు బందు చేయుటకు నిర్ణయించారని అన్నారు. 23, 24 శని, ఆదివారాలు సెలవు వచ్చాయని, 27వ తేదీ బక్రీద్ సెలవు కావడంతో మొత్తం 5 రోజులు బ్యాంకు లు పని చేయకపోవుటం దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది ఎస్బిఐ ఖాతాదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో వెంటనే ఆర్బిఐ, కేంద్ర ప్రభుత్వం యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరిపి సమ్మెను విరమింప చేయించి ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రస్తుతం అన్ని బ్యాంకులలోను, ఏటీఎంలలో క్యాష్ కొరత విప రీతంగా ఉందన్నారు. బ్యాంకులో దాచుకున్న సొమ్ము లక్ష రూపాయలు తీసుకోవడానికి వెళితే క్యాష్ లేదని రూ.10 వేలు మాత్రమే ఇవ్వగలము అని, రూ.50 వేల రూపాయలు అడిగితే 5 వేల రూపాయలు ఇస్తామని సిబ్బంది చెప్పుటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాష్ కొరత రావడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. బ్యాంకు లు బాగుండాలంటే గతంలో మాదిరిగా బ్యాంకులలో క్యాష్ ఎంత వేసుకున్న, ఎంత తీసుకున్న నిబంధనలు పెట్టకుండా ఉంటే బ్యాంకు లు మరింత అభివృద్ధి పథంలో నడుస్తాయని మా పార్టీ అభిప్రాయం వ్యక్తం చేశారు.. క్యాష్ రూపంలో లావాదేవీలు జరగకపోతే బ్యాంకుల పరిస్థితి ఏమిట నీ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తుందిని, ప్రజలచే ఎన్నుకో బడిన ప్రభుత్వాలు ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచే నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: నగర అభివృద్ధి కోసం అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు మంగళవారం అన్ని విభాగాల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గృహగణన, నగరంలోని వెండింగ్ జోన్లు, స్వచ్ఛ సర్వేక్షణ్, విభాగాల వారీగా కార్యకలాపాలు, రాబోయే రోజుల్లో చేపట్టవలసిన పనులపై సుధీర్ఘంగా చర్చించారు. గృహగణన ప్రక్రియలో ఎలాంటి ఇళ్ల మినహాయింపు, డూప్లికేషన్ లేకుండా అత్యంత జాగ్రత్తగా సర్వేను పూర్తిచేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్ సరిహద్దుల నిర్ధారణ, ఇంటింటి సమాచారం సేకరణ, మ్యాపుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ వంటి అంశాలను క్షుణ్ణంగా అమలు చేయాలని తెలిపారు. గృహగణన పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తయితే భవిష్యత్తు ప్రభుత్వ ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలుకు ఉపయోగపడే సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే ఇంజనీరింగ్, టౌన్ప్లానింగ్, శానిటేషన్ అధికారులు సమన్వయంతో

నగరమంతా సర్వే చేసి ప్రస్తుతం ఉన్న వెండింగ్ జోన్లతో పాటు కొత్త వెండింగ్ జోన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. వీధి వ్యాపారుల జీవనోపాధికి భంగం కలగకుండా, ట్రాఫిక్ మరియు పార్కింగ్ రెగ్యులేషన్స్ తప్పనిసరిగా పాటించేలా ఈ నూతన వెండింగ్ జోన్లను గుర్తించాలన్నారు. ముఖ్యంగా ఆ జోన్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని.. అందుకు అనువైన ప్రధాన రహదారులను ముందుగా పరిశీలించాలన్నారు. ఎక్కడా కూడా ఫుట్ పాత్ లు, రహదారులు మాత్రం ఆక్రమణకు గురికాకూడదని స్పష్టం చేశారు. చివరగా టౌన్ వెండింగ్ కమిటీ ఆమోదం పొందిన తర్వాత వాటిని నోటిఫై చేయడం జరుగుతుందన్నారు. అలాగే వీధి వ్యాపారులకు డిజిటల్ ఐడీ కార్డులు ఇస్తామని చెప్పారు. తద్వారా ఏఏ ప్రాంతాలకు చెందిన వీధి వర్తకులకు అవే ప్రాంతాలలో వ్యాపారం చేసుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీసి రానున్న వర్షాకాలం నేపథ్యంలో పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా రాబోయే గోదావరి పుష్కరాలకు నగరానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రహదారుల విస్తరణకు రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ను రూపొందించాలని సూచించారు. సమీక్షలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, సెక్రటరీ శైలజవల్లి, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎంహెచ్ఓ వినూత్న, రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, మేనేజర్ అబ్దుల్ మలిక్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కొత్తపేటలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో బంద్

కొత్తపేట (మనసులో మాట) మే 19.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వర్ణకార సంఘం పిలుపులో భాగంగా కొత్తపేటలో స్వర్ణకారులు మంగళవారం బంద్ నిర్వహించారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రత్యేక నిధులు కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతివృత్తుల వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన బంద్కు స్థానిక స్వర్ణకారులు, వ్యాపారులు మద్దతుగా తమ వ్యాపారాలను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన తెలిపారు. కుటుంబ పోషణ భారంగా మారింది స్వర్ణకార సంఘం నేతలు ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు చేతివృత్తుల వారు మాట్లాడుతూ.. మార్కెట్లో ఇప్పటికే బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో వ్యాపారాలు పూర్తిగా

మందగించాయని, దీనికి తోడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బంగారం, వెండి కొనుగోళ్లపై చేసిన వ్యాఖ్యల ప్రభావం తమ వృత్తిపై తీవ్రంగా పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి కోల్పోయి, కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రత్యేక నిధులు, ప్యాకేజీలు ప్రకటించి తమకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.స్వర్ణకారుల హక్కుల సాధన కోసం, వృత్తి మనుగడ కోసం అంతా ఏకమై సంఘటితంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో, కొత్తపేట పోలీస్ స్టేషన్లో అధికారులకు అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం తో పాటు ప్రముఖ నాయకులు వీర మల్ల జేజి, రామోజీ నాగేశ్వరావు, కాకరపర్తి శ్రీనివాసు, పొడగట్లపల్లి బ్రహ్మాజీ, తామరపల్లి బ్రహ్మానందం, దుద్దిపూడి సత్తిబాబు, కరప మణికంఠ, కాకరపర్తి సుందరం, తామరపల్లి ప్రసాద్, సంఘ సభ్యులు, స్వర్ణకార కార్మికులు పాల్గొన్నారు.

రోగులకు భరోసాగా ఫ్యామిలీ డాక్టర్

కాకినాడ (మనసులో మాట) మే 19

కుటుంబ వ్యవస్థలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు ఉంటే 80 రోగాలను ప్రాథమిక స్థాయి లోనే గుర్తించి సకాలంలో చికిత్స చేసి నయం చేసే అవకాశం ఉంటుందని ప్రముఖ ఎముకల, నరాల వైద్య నిపుణులు డాక్టర్ బొండా సూర్యారావు అన్నారు. కాకినాడ లోని రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పూర్వకాలం లో ఫ్యామిలీ డాక్టర్ రోగుల కుటుంబాల మధ్య బంధం ఉండేదని ఏ జబ్బు వచ్చినా సరైన సమయంలో నాణ్యమైన వైద్యం అందించే వారని అన్నారు. వారికి కుటుంబ సభ్యుల ఆరోగ్య చరిత్రపై

పూర్తి అవగాహన ఉండేదన్నారు. దీంతో ప్రాథమిక స్థాయిలోనే నవజాత శిశువు నుంచి వృద్ధుల వరకు వచ్చే సాధారణ వ్యాధులను నయం చేసే వారని అన్నారు. కానీ నేడు ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ కనుమరుగు అవడంతో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా సూపర్ స్పెషలిస్టుల దగ్గరికి పరిగెత్తాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంజీవని పథకం ద్వారా వైద్య సలహాలు పొందే అవకాశాన్ని కల్పించిందన్నారు. అదే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల ఆరోగ్య స్థితి నిర్ధారణకు 41 రకాల డయాగ్నిస్టిక్ పరీక్షల్ని 104 వాహనాల ద్వారా ఇంటి పరిసరాలలోనే చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని అన్నారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తరచు ఇంటింటికి వెళ్లి వైద్య సలహాలు ఇస్తున్నారని డాక్టర్ సూర్యారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎమ్మెల్సీ అనంతబాబు పై కేసు విచారణ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ముద్దాయిగా ఉన్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుపై నేటి (బుధవారం) నుంచి హత్య కేసు విచారణ రెగ్యులర్ గా ప్రారంభం కానుంది. హత్య చేసిన నేరంలో ముద్దాయిగా ఉన్న అనంతబాబుకు సుప్రీం కోర్టు ఇచ్చిన బెయిలును ఈ నెల 13న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రద్దు చేసిన విషయం తెలిసిందే. బెయిల్ నిబంధనలను ధిక్కరించినందుకు బెయిల్ రద్దయింది. హత్య కేసులో ప్రధాన సాక్షులను భయపెట్టి, ఒక్కొక్కరికీ లక్ష రూపాయలు ఇచ్చి, హత్య కేసులో తప్పుడు సాక్ష్యం చెప్పిన అనంతరం మరో రెండు లక్షల రూపాయలు ఇస్తామని బెదిరించి ప్రలోభ పెట్టాడు కాబట్టి బెయిల్ రద్దు చేయమని ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ళ సుబ్బారావు కోర్టును కోరారు. ఇరు వర్గాల వాదన అనంతరం ఎస్పీపీ ముప్పాళ్ళ సుబ్బారావు వాదనను అంగీకరిస్తూ హత్య కేసులో అనంతబాబుకు ఇచ్చిన బెయిల్ ను కోర్టు రద్దు చేసింది.

నేటి నుంచి రెగ్యులర్ విచారణ ప్రారంభం..

దళిత యువకుడిని హత్య చేసిన నేరంలో ముద్దాయిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు పై నేటి (బుధవారం) నుండి రెగ్యులర్ విచారణ ప్రారంభం కానుంది. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి పిటీ వారెంట్ పై జిల్లా న్యాయస్థానానికి హత్య కేసు విచారణకు అనంతబాబును హాజరు పరుస్తారు. అనంతబాబు ఏప్రిల్ 25 నుండి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్నాడు. బెయిల్ నిబంధనలు ఉల్లంఘించినందుకు అనంతబాబు మొదటి ముద్దాయిగా ఉన్నాడు. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కోర్టులో వేసిన పిటీషన్ పై న్యాయమూర్తి ఈ రోజు (బుధవారం) ఆదేశాలు ఇవ్వనున్నారు. దళిత యువకుడి హత్య కేసు విచారణ ప్రారంభం కానున్న తరుణంలో ప్రభుత్వం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావును నియమించింది.

గోమాత సేవే గోవిందుడి సేవ

- సింహాచలం గోశాలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మూడు లారీల వట్టిగడ్డి విరాళం

జగ్గంపేట (మనసులో మాట) మే 19.. గోమాత సంరక్షణకు తమ నిబద్ధతను చాటుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో సింహాచలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ గోశాలలకు మూడు లారీల వట్టిగడ్డిని సోమవారం తరలించారు. జగ్గంపేట చైతన్య స్కూల్ ఆవరణ నుండి పంపించిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని లారీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, "గోమాతను పూజించడం మన సంస్కృతి. గోసేవ చేస్తే ఆ భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయి. సనాతన ధర్మ పరిరక్షణలో గోసంరక్షణ కీలకం" అని అన్నారు. ఇప్పటివరకు తమ ఫౌండేషన్ ద్వారా టీటీడీ గోశాలలకు 180 లారీలు, అన్నవరం దేవస్థానం గోశాలకు 8 లారీలు, శ్రీ పీఠం, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గోశాలలకు మూడేసి లారీలు, సింహాచలం అప్పన్న గోశాలకు 3 లారీల వట్టిగడ్డిని అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ గోసేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కోర్పు సాయి తేజ, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, బస్వాచన బాబు, మారిశెట్టి రాధా, పిలా మహేష్, నాని రాజు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన వైసీపీ ప్రభుత్వం

- వీధి సుబ్రహ్మణ్యం సంస్మరణలో మండిపడ్డ... కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

దళితుల మేనమామ అంటూ ప్రచారం చేసుకున్న వైసీపీ ప్రభుత్వం, వాస్తవానికి దళిత సమాజాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందని, దళితుల సంక్షేమం పేరుతో వచ్చిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాల భవిష్యత్తును దెబ్బతీశారని, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన నిందితుడు అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోకుండా, నేరస్తుడిగా అభియోగాలు మోపుతున్న నిందితుడ్ని జగన్ రెడ్డి వెంటేసుకుని తిరుగుతున్నాడని, జగన్ రెడ్డి పాలనలో దళితులపై రెచ్చిపోయి దాడులకు దిగబడనారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ చేతిలో హత్యకు గురై డోర్ డెలివరీ కాబడిన వీధి సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా ఎస్ సి సెల్ ఆధ్వర్యంలో రేచర్ల పేట, అంబేద్కర్ గ్లోబ్ సెంటర్ నందు నిర్వహించిన సంస్మరణం కార్యక్రమంలో శాసనసభ్యులు వనమడి కొండబాబు పాల్గొని వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి గత వైసిపి పాలనలో నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ నమ్మించి దళితుల గొంతుకోసారిని, జగన్ ప్రభుత్వ హయాం లో దళితులను ఎంతగా ఊచకోత కోశారో డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం,నర్సీపట్నం ఆసుపత్రి కి చెందిన దళిత డాక్టర్ సుధాకర్, హత్యలే ఉదాహరణ అన్నారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. దీంతో లక్షలాదిమంది దళిత సోదరులు కోట్లాది రూపాయల బ్యాంకు సబ్సిడీ లోన్లు కోల్పోయారని తెలిపారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి చిన్న మాట్లాడుతూ స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, యువత ఆర్థిక స్థిరత్వానికి కీలకమైన పథకాలు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచి పోయాయని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం దళిత సంక్షేమాన్ని కేవలం నినాదాలకే పరిమితం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి, రుణాలు, శిక్షణ కార్యక్రమాలకు మళ్లీ ఊత మిస్తున్నాయన్నారు. దళిత యువతలో ఆత్మ విశ్వాసం పెంపొందించే కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో నగర ఎస్ సి సెల్ అధ్యక్షుడు అంబటి సత్యనారాయణ (చిన్న), ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, సికోటి అప్పలకొండ, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, పోలిపల్లి జగన్, ఏడిద శ్రీను, బత్తిన ఉమా, పెదపూడి కుమార్, బొడ్డుపల్లి నాని, మూడే రాజబాబు, మురుండ నాగేశ్వరరావు, నాగేంద్ర కుమార్, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా ఎం ఏ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా జనగణన ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన... జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..

కాకినాడ (మనసులో మాట) మే 19.. జనగణన 2027లో భాగంగా కాకినాడ పట్టణం 50వ వార్డు గైగులపాడు వద్ద ఆంధ్ర బ్యాంకు కాలనీలో నిర్వహిస్తున్న ఇంటింటా జనగణన ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాయి ప్లాజా అపార్ట్మెంట్ లో ఎన్యూమరేట్ నమోదు చేస్తున్న కుటుంబ వివరాలను జేసీ అపూర్వ భరత్ పరిశీలించారు. కుటుంబ యజమాని తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన జనగణన ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు కృషి చేయాలని జేసీ అపూర్వ భరత్ తెలిపారు

కీర్తిశేషులు నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా నివాళు లర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి (మనసులో మాట) మే 19: ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, లోక్ సభ స్పీకర్ గా ,రాష్ట్రపతి గా భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ నీలం సంజీవరెడ్డి, జయంతి సందర్భంగా రామవరం లో సంజీవరెడ్డి విగ్రహానికి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,అనపర్తి మండలం కూటమి నాయకులు,రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ అనంత బాబు జన్మదిన వేడుకలు

ఎటపాక (మనసులో మాట), మే 19: పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామంలో ఎమ్మెల్సీ అనంత బాబు జన్మదిన వేడుకలు ఎటపాక మండల వైకాపా నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వైకాపా మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు)మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంత బాబు రంపచోడవరం నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు తోట శశి కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు, గుడిమల్ల నాగలక్ష్మి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో మాత్రమే కనువిందు చేసే మే పుష్పం

శంఖవరం (మనస్సు లో మాట)మే 19.. ప్రతీ ఏడాదిలో మే నెలలో మాత్రమే వికసించే మే పుష్పం శంఖవరం మండలం కేంద్రం అయిన శంఖవరం గ్రామం లోని మాజీ శాసనసభ్యురాలు పర్వత బాపనమ్మ ఇంట వికసించి అందరినీ ఆకర్షిస్తుంది. ఇది చూడటానికి ఎరుపు, గులాబీ రంగుల్లో పుట్ బాల్ ఆకారంలో గుత్తులుగా పూసే ఈ పువ్వులు ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ మొక్క ఏడాది పొడవునా పచ్చటి ఆకులతో ఉన్నప్పటికీ , కేవలం మే నెలలో మాత్రమే పూలు పూస్తాయి,

ఏలేశ్వరం లో నేడు మందుల షాపులు బంద్..

ఏలేశ్వరం (మనసులో మాట) మే 19.. అఖిల భారత కెమిస్ట్ ల సమాఖ్య ఆల్ ఇండియా సమ్మెకు పిలుపు మేరకు మే 20 బుధవారం దేశ వ్యాప్తంగా మందుల షాపులన్నీ మూతపన్నున్నాయి. ఈ మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం అయిన ఏలేశ్వరం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు నాని మాట్లాడుతూ మందుల షాపుల నిర్వాహకులు ఎదుర్కొనే పలు సమస్యలను గూర్చి వివరంగా తెలిపారు. ప్రధానంగా ఆన్లైన్ మందుల అమ్మకాల ద్వారా తమ వ్యాపారాలు కుంటుపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. అలాగే కార్పొరేట్ సంస్థలు ప్రకటించే అధిక డిస్కౌంట్ వల్ల చిరు వ్యాపారులకు పెద్ద ఎత్తున నష్టాలు వాటిల్లుతున్నాయన్నారు. దీనితోపాటు నకిలీ మందుల అమ్మకాలను నివారించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒక్కరోజు పాటు నిర్వహించే సమ్మె తో వినియోగదారులు అసౌకర్యంగా భావించకుండా సమ్మె కి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీను కోశాధికారి వాగు. రమేష్ తదితరులు పాల్గొన్నారు

తాళ్లూరు లిఫ్ట్ ఫేజ్-2 పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి (మనసులో మాట) మే 19: పుష్కర ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన గండేపల్లి మండలం తాళ్లూరు లిఫ్ట్ ఫేజ్-2 పనులకు రూ.52 కోట్లతో జగ్గంపేట శాసనసభ్యులు,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ఇంధన పొదుపును ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు రథం ర్యాలీని అతి తక్కువ వాహనాలతో జగ్గంపేట క్యాంప్ ఆఫీస్ నుండి తాళ్లూరు వరకు నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ భరత్ తో కలిసి గంగాదేవికి పూజ చేసి,పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పూర్తయితే 31 వేల ఎకరాలకు సాగునీరు అంది శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

ఇది నా అదృష్టం అని జ్యోతుల నెహ్రూ అన్నారు.నారా లోకేష్ చేతుల మీదుగా జరగాల్సిన ఈ కార్యక్రమం ఇంధన పొదుపు దృష్ట్యా ఆయన రద్దు చేసుకోవడంతో నా చేతుల మీదుగా ప్రారంభమైంది అని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ.52 కోట్లు కేటాయించి క్యాబినెట్ ఆమోదం తెలిపారు.మెగా కృష్ణారెడ్డి ముందుకు వచ్చి పనులు ప్రారంభించడం అభినందనీయం అన్నారు.చంద్రబాబు 4 సార్లు సీఎంగా ఉన్నప్పుడు నేను 4 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి,ఆయన సహకారంతో 4 ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకురావడం దేశంలోనే అరుదు. దేవుడి కార్యక్రమాలపై,గోశాల గడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కార్యకర్తల సహకారంతో ప్రతి పనినీ విజయవంతంగా చేస్తున్నాం.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేస్తోంది.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,ఇరిగేషన్ ఎస్ఈ ఏసుబాబు,ఈఈ రాజేశ్వరరావు, మెగా ఇంజనీరింగ్ కంపెనీ జనరల్ మేనేజర్ అన్నం దేవుల సతీష్, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు,అడపా భరత్, కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు,కందుల చిట్టిబాబు,కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, కంటిపూడి సత్యనారాయణ, శీలామంతుల వీరబాబు,తోట రవి,కుంచే రాజా, అడబాల రామాంజనేయులు,పైడ్లి వెంకటేశ్వరరావు, జీను మణిబాబు,దొమ్మ శ్రీను,సుంకవిల్లి రమేష్,తదితర నాయకులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రైతుల అదనపు ఆదాయానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం (మనసులో మాట), మే 19 : రైతులకు ఆదాయం పెంచేలా పరిశోధనలు ఉండాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెం డాక్టర్ వైయస్సార్ ఉద్యానవర్సిటీ ఆవరణలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు తేనెటీగల పెట్టెలను సబ్సిడీపై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టారని, అందుకు అనుగుణంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఆలోచనలు చేయాలని అన్నారు. అంతర పంటల విషయంలో రైతులకు మెరుగైన సలహాలు, సూచనలు అందిస్తే వివిధ రకాల వాణిజ్య పంటలు సాగు చేసి ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. కొబ్బరి అంతర్ పంటగా కోకో, పోక చెక్క తదితర పంటలను సాగు చేసి మంచి ఆదాయం సాధిస్తున్నారన్నారు. ఆయా భూముల రకాలను బట్టి ఏయే పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుంది అనే విషయంపై రైతులు అవగాహన కలిగించాలని అన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని అన్నారు. వ్యవసాయ ఉద్యాన వాణిజ్య పంటల్లో ఈ ప్రాంతం ప్రథమ స్థానంలో ఉండే విధంగా విశ్వవిద్యాలయం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. తేనెటీగల పెంపకందారులకు సబ్సిడీపై తేనె పెట్టెలను పంపిణీ చేశారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కె.ధనుంజయ రావు, విశ్వ విద్యాలయ అధికారులతో పాటు పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, పసుమర్తి రామ లక్ష్మణ్, వర్తనపల్లి కాశి వాడపల్లి సుబ్బరాజు, కొనగల హరినాథ్, పసల కొండ అరసాల నారాయణ, కేతిరెడ్డి రాంబాబు, బేదపూడి వెంకటేశ్వరరావు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాకినాడ ను పరిశుభ్ర మైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు.

శానిటేషన్ పర్యవేక్షణకు మూడు ప్రత్యేక బృందాలు... - కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

కాకినాడ (మనసులో మాట) మే 19.. కాకినాడ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా అభివృద్ధి చేయడానికి నగర పాలక సంస్థ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు మూడు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందాలు ప్రతి మూడు గంటలకు ఒకసారి తమకు కేటాయించిన ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను పరిశీలించి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాయని ఆయన వెల్లడించారు.

మంగళవారం ఉదయం 30 వ డివిజన్ పరిధిలోని గోల్డ్ మార్కెట్ సెంటర్, బాదంవారి వీధి, దేవాలయం వీధి, మాజేటివారి వీధి ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించి శానిటేషన్ నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, డివిజన్ టీడీపీ ఇన్చార్జ్ అద్దేపల్లి గంగరాజు, క్లస్టర్ ఇన్చార్జ్ గదులు సాయిబాబా తదితరులు డివిజన్లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. కాలువల శుభ్రపరిచే పనులు సక్రమంగా జరగడం లేదని కమిషనర్ కు స్థానికులు వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ ప్రతిరోజూ డ్రైన్లు శుభ్రం చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలోని మెయిన్ రోడ్, సినిమా రోడ్, దేవాలయం వీధి, జిల్లా పరిషత్ సెంటర్, కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ప్రజల సహకారంతో కాకినాడను పరిశుభ్రమైన, అందమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ అనిల్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సత్తిబాబు, ట్యాప్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు కూటమి నాయకులు, రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షులు సోమిశెట్టి కుమార్, వంకాయల కృష్ణ, దంగేటి సతీష్, విద్యపు మురళి, చెక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజు వర్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం..

- రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఉద్ఘాటన
- నరసాపురం రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి, విచారం
- ముందుగా రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో నొక్కి రాజు వర్మ మృతదేహాన్ని సందర్శించి.. నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల
- ఆ తర్వాత నరసాపురంలోని మృతుడు రాజు వర్మ ఇంటికి వెళ్లి పరామర్శ
- కుటుంబ సభ్యులను ఓదార్చి.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ
- యువకుడైన రాజు వర్మ మృతి.. ఆ కుటుంబానికి తీరని లోటు
- ప్రభుత్వం, జనసేన పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటాం
- రాజు వర్మ కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే బలరామకృష్ణ హామీ

తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యువాత పడిన నొక్కిరాజు వర్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. నరసాపురం గ్రామంలో మృతుడు నొక్కి రాజు వర్మ కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.. తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోరుకొండ మండలం జంబూపట్నం వద్ద ఆదివారం రాత్రి ఖాళీ లారీ ఢీకొనడంతో నరసాపురం గ్రామానికి చెందిన యువకుడు నొక్కి రాజు వర్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన పట్ల ఎమ్మెల్యే బలరామకృష్ణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ముందుగా రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ.. నొక్కిరాజు వర్మ మృతదేహాన్ని సందర్శించి, ఆవేదన చెందారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, అధికారులు, పోలీసులతో మాట్లాడారు. పంచనామా, పోస్టుమార్టం తదితర కార్యక్రమాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అక్కడే ఉన్న నొక్కిరాజు వర్మ కుటుంబ సభ్యులు, బంధువులను, స్నేహితులతో మాట్లాడారు. తీవ్ర సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ మేరకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడించారు. మనోధైర్యంతో ఉండాలని వారికి ధైర్యం చెప్పారు.

ఆదుకుంటాం.. అండగా ఉంటాం!..

రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో నొక్కి రాజు వర్మ మృతదేహాన్ని సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నరసాపురం గ్రామానికి వెళ్లారు. అక్కడ నొక్కిరాజు వర్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుడు నొక్కి రాజు వర్మ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున, జనసేన పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే బలరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ "యువకుడైన నొక్కిరాజు వర్మ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం దురదృష్టకరమైన ఘటన" అని ఆవేదన వ్యక్తం చేశారు. నొక్కిరాజు వర్మ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. నిండు నూరేళ్లు జీవించాల్సిన రాజు వర్మ ఈ విధంగా మృత్యువాత పడటం బాధాకరమని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. నొక్కిరాజు వర్మ కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బలరామకృష్ణ భరోసా కల్పించారు. రాజు వర్మ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఎమ్మెల్యే బలరామ కృష్ణ నివాళులర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ మోడ్ ట్రస్ట్ బోర్డు మెంబర్ గా పావులూరి

అనపర్తి (మనసులో మాట), మే 19: సింహాచలంలో మే 21వ తేదీన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా, పావులూరి శ్రీనివాసరావు ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా, ప్రమాణ స్వీకార మహోత్సవం కు విచ్చేయాలని, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని కోరిన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ పావులూరి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల కూటమి నాయకులు, దొంతమూరు గ్రామ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

ఏలేశ్వరం లో పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి

ఏలేశ్వరం (మనసులో మాట) మే 19.. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండల కేంద్రం లో పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల శాఖ కార్యదర్శి పాకలపాటి సోమరాజు నాయకత్వం లో బాలాజీ చౌకు సెంటర్లో మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు చెక్కల రాజకుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. సుందరయ్య స్వాతంత్ర సమర పోరాట నందు విప్లవాల ఉద్యమ నేత అన్నారు. ఆయన చేసిన సేవలు నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకుని తమ హక్కులు సాధించుటకు పోరాటాల వైపు పయనించాలని పిలుపు నిచ్చారు. ఆయన మరణించినా ఆయన ఆశయాలను కార్మికులు మేధావులు రైతులు యువకులు ఆయన చేసిన సేవలను గుర్తించుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 19వ తేదీన సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏలేశ్వరం వ్యాపారస్తులు నగర పంచాయతీ ప్రజల ఆర్థిక సహకారం తో మండుటెండలో ప్రజలకు అందిచడం న జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు టి అంజయ్య ఆదర్శ భవన నిర్మాణ సంఘం నాయకులు అడప శివప్రసాద్ నాగేశ్వరరావు మహిళా సంఘం కొల్లు సుశీల బల్ల వెంకటలక్ష్మి నడిపల్లి సత్యవతి కోణాల సత్యవతి తాపీ మేస్త్రి ఏలేశ్వరం సంఘం నాయకులు శంకర్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

ఖరీఫ్ కు సాగుకు రైతులకు ముందస్తు అవగాహన

అమలాపురం(మనసులోమాట) మే19: ఖరీఫ్ సాగునీటికోసం అమలాపురం రూరల్ నడిపూడి గ్రామంలో ముందస్తుగా విడుదలపై రైతులకు అవగాహన సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం.వి. రామారావు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఈ ఖరీఫ్‌లో సాగునీటిని ముందుగానే విడుదల చేయనున్న నేపథ్యంలో రైతులు కూడా ముందస్తుగా నర్సరీలు వేసుకుని, త్వరితగతిన నాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే ముందస్తు సాగు ద్వారా దిగుబడి పెరుగుదలతో పాటు వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు సమయానికి విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకుని వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని కోరారు.ఈ సమావేశంలో ఏడిఏ జి. కెన్నెడీ, మండల వ్యవసాయ అధికారి కె. ప్రవీణ్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రేమ్‌కుమార్, వీఏఏలు, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ఆసక్తి కనబరచాలి

- మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి సూర్య భాస్కర బాబు.

రౌతులపూడి (మనసులో మాట)మే 19: మండలంలోని రౌతులపూడి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రౌతులపూడి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీ ఫైనల్లో రౌతులపూడి కర్మ వారియర్స్ రవి టీం పై విజయం సాధించారు. ఈ టోర్నీలో మొత్తం మండల వ్యాప్తంగా 24 టీంలు పాల్గొనగా కర్మ వారియర్స్ టీం విజయం సాధించి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ ఇటమ్ శెట్టి సూర్య భాస్కర్ బాబు, స్కూల్ కమిటీ చైర్మన్ షేక్ సలీం పాల్గొన్నారు. టోర్నీ విజేతకు ఇట్టమ్ శెట్టి సూర్య భాస్కర్ బాబు తనయుడు ఇట్టమ్ శెట్టి అశోక్ 15 వేల రూపాయలు అందజేశారు. రన్నర్ కు సుర్ల జమీలు పదివేల రూపాయలు, విజేతలకు సీల్డ్ బహుమతులు కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ బాబు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి కనపరచాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని భాస్కర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ పులి మధు, సుర్ల గిరి, నాగబాబు, వి విజయ్, కీర్తి నాగు, పైల దివానం, గొల్లు సాంబశివ,

27న తిరుమలాయపాలెంలో సుదర్శన హోమం

గోకవరం (మనసులో మాట), మే 19 : గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో కొండపై వెలసిన శ్రీ వరహలక్ష్మీనృసింహస్వామి స్వయంభు క్షేత్రం స్వామివారి సన్నిధానంలో ఈనెల 27న సుదర్శన హోమం దంపతుల ఆధ్వర్యంలో పండితుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతినెలా చిత్తనక్షత్రం లక్ష్మీ సుదర్శన హోమం నిర్వర్తించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సుదర్శన హోమంలో పాల్గొనే భక్తులు పేరు, గోత్రనామాలు నమోదు చేయించుకోవాలని ఆలయ కమిటీ 6304687218 కోరారు

ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మహిళ ప్రాణాలు ప్రభుత్వం కాపాడాలి

- మహిళకు రాష్ట్ర ప్రభుత్వం లంగ్స్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించాలి
- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చేతుల మీదుగా రూ. 50 వేలు చెక్ లు పంపిణీ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మహిళ దుర్గకు రాష్ట్ర ప్రభుత్వం లంగ్స్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న దుర్గకు, అమిర్ భాష మిత్రబృందం రూ.50 వేలు ఆర్థిక సహాయం చెక్కులు మాజీ ఎంపీ భరత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ మార్గాని ఫౌండేషన్ ద్వారా దుర్గ కు గతంలో ఆర్థిక సహాయం అందించామని, అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అను యాదవ్ రూ. 1. 5 లక్షలు విలువ గల బంగారు చైన్ దుర్గాదేవికి అందించినట్లు వివరించారు. లంగ్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ కు సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారని, ఆరోగ్యశ్రీలో ఈ వ్యాధికి నిధులు మంజూరు అయ్యే అవకాశం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు ఆపరేషన్ కు నిధులు కేటాయించి మహిళ ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా అమిర్ భాష మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మార్గాని ఫౌండేషన్ నాయకులు, ఉభయ రాష్ట్రాల బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ మార్గాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాల స్వస్థ కార్యక్రమాల అమలు తీరుపై

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం క్షేత్రస్థాయి పరిశీలన

అమలాపురం (మనసులోమాట) మే 19: కోనసీమ జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాల అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం. దుర్గా రావు దొర వెల్లడించారు. కోనసీమ జిల్లాలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అమలు తీరును దాని ప్రగతిని పరిశీలించేందుకు కేంద్ర ప్రభు త్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ విశాఖపట్నం ప్రతినిధి డాక్టర్ రమణ యడ్డ మంగళవారం జిల్లాలో పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం. దుర్గారావు దొర మాట్లా డుతూ దేశ వ్యా ప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మల్టీ సెంట్రిక్ స్టడీ' లో భాగంగా ఈ క్షేత్రస్థాయి మూల్యాంకన ప్రక్రియ జరు గుతోందని వివరించారు. జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా

పిల్లలకు అందుతున్న వైద్య సేవలు, ప్రస్తుత స్థితిగతు లపై ఆర్బీఎస్కే జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమలత పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ముమ్మిడివరం కార్యాల యం నందు కేంద్ర ప్రతినిధికి సమగ్రంగా వివరించారు. అదేవిధంగా సమన్వయ సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టారన్నారు.ఈ సందర్భం గా కేంద్ర ప్రతినిధి డాక్టర్ రమణ యడ్డ జిల్లా ఆరోగ్య శాఖలోని వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్ర మం కేవలం వైద్య శాఖకే పరిమితం కాకుండా, పిల్లల సమగ్ర వికా సానికి తోడ్పడేలా ఐ.సి.డి.ఎస్ పాఠశాల విద్యాశాఖ వంటి అనుబంధ విభాగాల అధి కారులతో ఉన్నత స్థాయి సమ న్వయ సమావేశాన్ని నిర్వహిం చారన్నారు. అనంతరం, జిల్లా కేంద్రం అమలాపురంలోని జిల్లా సత్వర వైద్య సేవల కేంద్రాన్ని బృంద సభ్యులు సందర్శించార న్నారు. అక్కడ అందుతున్న సేవల వివరాలు, వైద్య సిబ్బంది హాజరు, పనితీరుతో పాటు కేంద్రంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాల ప్రస్తుత పరిస్థి తిని స్వయంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన నిరం తర మూల్యాంకన ప్రక్రియ ఈ నెల 22 వరకు జిల్లాలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డి సి హెచ్ ఎస్ కార్తీక్ ,జిల్లా విద్యా శాఖాధికారి పి నాగేశ్వర రావు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే నాగమణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెంది న ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ పల్లాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

పి గన్నవరం మే 19(మనసులో మాట) మొగలి కు దు రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పల్లాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు అనంతరం అన సంతర్పణ మంగళవారం జరిగింది.శ్రీ పల్లాలమ్మ అమ్మవారిని రాజోలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి పాముల రాజేశ్వరిదేవి , వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి

ప్రకాష్ పాముల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడి శ్రీను తాత కాపు పోతు కాశీ కోటి బుజ్జి పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా రీ సర్వే పనులు చేయాలి: జెసి

ఏలూరు/దెందులూరు మే, 19 (మనసులో మాట)

రీసర్వే పై రైతుల నుండి వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు.దెందులూరు నియోజవర్గంలో వట్లూరు, కొవ్వలి, తదితర గ్రామాలలో మంగళవారం రీసర్వే పనులను జేసి పరిశీలించారు. ఈ సందర్భంగా

జేసి అభిషేక్ గౌడ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా రీసర్వే పనులు చేయాలన్నారు. సంబంధిత భూముల రైతులకు నోటీసులు ఇచ్చి రీసర్వే చేపట్టాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేని భూమి రికార్డులు రూపొందించాలన్నారు. భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.

ఎమ్మెల్సీ అనంత బాబుకు వ్యతిరేకంగా దళితులు ఆందోళన

సామర్లకోట (మనసులో మాట) మే 19 ; ఎమ్మెల్సీ అనంతబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా సామర్లకోటలో మంగళవారం దళిత నేతలు ఆందోళన నిర్వహించారు. సామర్లకోట బలుసుల పేట అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, దళిత సమాఖ్య అధ్యక్షులు కాపవర కుమార్ (కేకే) ఆధ్వర్యంలో దళితులు నిర్వహించారు. ఎమ్మెల్సీ అనంతబాబు

ఆందోళన కారణంగా దళితులకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందని, అనంత బాబుకు ఉరిశిక్ష విధించాలని కుమార్ డిమాండ్ చేశారు.2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో 56,000 మంది దళితులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారన్నారు. దళితులపై ప్రేమ చూపుతున్నట్లు నటిస్తున్న జగన్మోహన్ రెడ్డి పై కూడా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబును అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి రక్షించడం జరిగిందని కుమార్ ఆరోపించారు.నేతలు గుడాల శంకర్, కలవల బుజ్జి, మొండెం సర్రయ్య, దాట్ల శ్రీను ఇంజుమల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో దళితులకు తీరని అన్యాయం

"నా ఎస్సీలు.. నా ఎస్టీలు" అంటూ నమ్మబలికి గొంతు కోసిన జగన్ రెడ్డి....

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారి మళ్లింపు.....

- ఎమ్మెల్యే సొంగ. రోషన్ కుమార్....

చింతలపూడి(మనసులో మాట) మే 19 : ఎస్సీ, ఎస్టీలపై అపారమైన ప్రేమ ఉన్నట్లు నటిస్తూ, తడిగుడ్డతో గొంతు కోసినట్లుగా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వ్యవహరించారని చింతలపూడి శాసనసభ్యులు సొంగ.రోషన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

మంగళవారం సాయంత్రం దళిత నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంగ. రోషన్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎస్సీలపై దాడులు గణనీయంగా పెరిగాయని ఆరోపించారు. దళితుల సంక్షేమం పేరుతో పెద్ద ఎత్తున హామీలు ఇచ్చినప్పటికీ, ఆ వర్గాలకు న్యాయం జరగలేదని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను లక్ష్యాలకు విరుద్ధంగా దారి మళ్లించడం వల్ల దళితుల అభివృద్ధి దెబ్బతిన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల హక్కులు, సంక్షేమం మరియు భద్రత కోసం ప్రభుత్వం నిజాయితీతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఇంత జరిగిన తర్వాత కూడా ప్రజలు జగన్ రెడ్డి మోసపూరిత ప్రభుత్వానికి 11 సీట్లతో బుద్ధి చెప్పిన అధికార దాహంతో జగన్మోహన్ మూకలు రాష్ట్రంలో రెచ్చిపోతున్నాయి అనంతపురం జిల్లాలో ఎంపీడీవో జవహర్ పై అమానుషంగా వైసిపి మూకలు దాడి చేయడం అందుకు నిదర్శనం అన్నారు.

ఈ సమావేశంలో టిడిపి పార్టీలోని దళిత నాయకులు, పార్టీ శ్రేణులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మత్స్యకార సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

కాకినాడ (మనసులో మాట) మే 19 రాష్ట్ర కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి మరోసారి పెద్దపీట వేస్తూ మత్స్యకారుల సేవలో కార్యక్రమం ద్వారా రాష్ట్రం లోని 1,30,796 మంది మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడం ఎంతో అభినందనీయమని కాకినాడ పార్లమెంట్ జనసేన పార్టీ ఎలక్షన్ కమిటీ సభ్యుడు, మల్లాడి ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ మంగళవారం అన్నారు.మత్స్య కారుల జీవనోపాధి అభివృద్ధికి, వారి కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని ఆయన తెలిపారు. వేట నిషేధ భృతి కింద ఒక్కో కుటుంబానికి రూ.20 వేల చొప్పున అందించడం ద్వారా మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మత్స్యకారుల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు .మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా బలాన్నిస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

కాజులూరు మండలంలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం

ప్లాస్టిక్ వ్యర్థాలకు బదులుగా నిత్యావసరాలు - పర్యావరణ పరిరక్షణకు వినూత్న చర్య

కాజులూరు (మనసులో మాట) మే 19.. గ్రామాల్లో పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను తగ్గించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పే లక్ష్యంతో కాజులూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రవేశపెట్టిన 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు కార్మిక భీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఉపయోగించిన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, పాత ఇనుము, అట్టపెట్టెలు వంటి వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో పడేయడం వల్ల అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, వాటిని సక్రమంగా సేకరించి పునర్వినియోగానికి పంపించే ఉద్దేశంతో ఈ స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా తడి చెత్తకు వేరుగా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి స్వచ్ఛ రథానికి అందజేస్తే, వాటి విలువను అంచనా వేసి ప్రజలకు సమానమైన నిత్యావసర సరుకులు లేదా నగదు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛ రథం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెరగడంతో పాటు ప్రజల్లో అవగాహన కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనకు ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాజులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీ ఎం. సత్యనారాయణ మూర్తి, మండల పరిషత్ కార్యాలయ పరిపాలనా అధికారి ఆర్. పద్మలత, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు, క్లాప్ మిత్రులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్ పర్యటన పై దళిత టిడిపి నాయకుడు సత్తిబాబు ప్రచారం

ఓర్వలేని పాటంశెట్టి దాడి అగ్రకుల అహంకారానికి పరాకాష్ఠ -మండల దళిత టిడిపి ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్

గోకవరం (మనసులో మాట), మే 19 : టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ పర్యటన పై బూరుగుపూడిలో దళిత టిడిపి నాయకుడు మురా సత్తిబాబు ప్రచారం చేస్తుండగా ఓర్వలేని పాటంశెట్టి సూర్యచంద్ర కక్షపూరితంగా దాడి చేశాడని, చెప్పుతో కొట్టి, కులం పేరుతో బహిరంగంగా దూషించాడని అందుకు పాటంశెట్టి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని గోకవరం మండల దళిత టిడిపి ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం గోకవరంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గునిపే భరత్ మాట్లాడుతూ అగ్రకుల అహంకారానికి పరాకాష్ఠ ని, రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు. మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం అయితే జగ్గంపేట సస్యశ్యామలంగా మారుతుందని , అందుకునే పాటం శెట్టి ఓర్వలేక టిడిపిని, ఎమ్మెల్యేను అగౌరవపరిచే విధంగా ప్రవర్తించడం జరిగిందన్నారు.

నష్టపరిహారం అందించాలి రక్షణ కల్పించాలి

నిందితుడు పాటంశెట్టి సూర్యచంద్రను 24 గంటల్లో అరెస్టు చేయాలని, బాధితుడు మురా సత్తిబాబుకు పోలీసు రక్షణ కల్పించి, చట్ట ప్రకారం నష్టపరిహారం అందించాలని భరత్ డిమాండ్ చేశారు. 48 గంటల్లో నిందితుడిని అరెస్టు చేయకపోతే, జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు రోడ్లపైకి వస్తాయని భరత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ పిట్ట అరుణ్ కుమార్, పల్ల నరేష్, గునిపే భీమరాజు, జక్కల చిన్ని, చీకట్ల శ్రీను, మోటపర్తి ఆనంద్, ఆకాశపు కిరణ్, కొల్లపు చంటి, గునిపే భాను, కడుగుల వెంకటరమణ, ఉల్లి బంగారయ్య, నరిసెట్టి రామకృష్ణ, పాల్గొన్నారు

తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన ఉమ్మిడి వెంకటరావు

ఏలేశ్వరం (మనసులో మాట) మే 19 ఇటీవల బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన ఉమ్మిడి వెంకట్రావు తిరిగి కాంగ్రెస్ స్కూటీకి మంగళవారం చేరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఉమ్మిడి వెంకట్రావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి 2019 శాసనసభ ఎన్నికలలో ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేశారు. అయితే ఆయన తన సొంత పరిస్థితుల కారణం మేరకు ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. 2024 ఎన్నికలలో కూటమి పార్టీలలో భాగంగా ఆయన టిడిపి అభ్యర్థి వరుపుల సత్యప్రభ తరపున ప్రత్తిపాడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ఆమె విజయానికి ఎంతో కృషి చేశారు. అయితే ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత బిజెపి పార్టీకి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఆ పార్టీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంతో బిజెపి పార్టీకి ఇటీవల రాజీనామా చేశారు. అనంతరం ఆయన మంగళవారం తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతూ ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలు మండల నాయకులను కూడా తీసుకుని వెళ్లి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం ఊట శ్రీను రామకుర్తి సూర్యనారాయణ, యనుమల రాజా రౌతులపూడి కి చెందిన దొంతంశెట్టి చంద్రశేఖర్ ఏలేశ్వరం రూరల్ మండలం గూనాపు శ్రీనివాస్, ఏలేశ్వరం టౌన్ కి చెందిన యనుమల కిరణ్ (శంఖవరం మండలం) ప్రత్తిపాడు మండలానికి చెందిన గజ్జలపూడి గ్రామ కి చెందిన ఈపి రమణ మొదలగు నాయకులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి సారధ్యం లో ప్రత్యేక ఆహ్వానితులు అయిన సిడబ్ల్యుసి కమిటీ అధ్యక్షుడు ఎం. ఎం. పల్లం రాజు సారధ్యం లో ఆంధ్రా ఇంచార్జి గణేష్ యాదవ్ తో కలసి జాయింట్ సెక్రటరీ పాలక్ వర్మ, పీసీసీ కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు (చిట్టిబాబు) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఉమ్మడి వెంకటరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు పార్లిమెంట్ ఇంచార్జి అయిన మల్లెపూడి రాంబాబు పెద్దాపురం ఇంచార్జి మరకల సూరిబాబు ప్రత్తిపాడు నియోజకర్గం నుండి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేసారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చేతుల మీదుగా ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఉమ్మిడి వెంకట్రావు ను ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షురాలు సి డబ్ల్యూ సి కమిటీ అధ్యక్షుడు ఎం ఎం పల్లం రాజు , అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు(చిట్టిబాబు) సమక్షంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి గా నియమించడం జరిగింది . పత్రిక సోదరులు అందరూ కూడా దీన్ని పరిగణలోకి తీసుకుని పార్టీ ను ముందుకు నడిపించాలి అని కోరి ప్రార్థిస్తూన్నాను అని అన్నారు.

లోకేష్ తో గన్ని కృష్ణ భేటీ!

- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో..

- రాజమహేంద్రవరం నగరంలో ఆసక్తికర చర్చ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను మంగళవారం అమరావతిలో 'గుడా' మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గన్ని కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపికైన లోకేష్ ను గన్ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్ఛం, దండలకు బదులు నోట్ బుక్స్ అందజేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ఫలితాలు సాధించడం తోపాటు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ పాఠశాల వైపు తల్లిదండ్రుల ఆలోచనలను మళ్లించిన లోకేష్ పనితీరును ఆయన అభినందించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో వీరి ఇరువురి మధ్య జరిగిన సంభాషణ పై తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నగర ప్రజలు ఆసక్తిగా ఉన్నారు. రాజమహేంద్రవరంలో రాజకీయ పరిస్థితులు, అవకాశాలను ఈ సందర్భంగా లోకేష్ కు గన్ని కృష్ణ వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన లోకేష్ త్వరలో నూటికి నూరు శాతం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావం నుండి సుశిక్షితులైన కార్యకర్తగా గన్ని కృష్ణ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా లోకేష్ ప్రస్తావించారు. పార్టీ విజయం, పటిష్టత, అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పార్టీని ముందుకు నడిపిస్తున్న నాయకత్వానికి తప్పని సరిగా గుర్తింపు ఉంటుందని మంత్రి లోకేష్..గన్ని కృష్ణతో అన్నట్టు తెలిసింది.

బీజేపీ జిల్లా వీవర్స్ సెల్ కన్వీనర్ గా అల్లంక సత్యనారాయణ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: తూర్పు గోదావరి జిల్లా వీవర్స్ సెల్ కన్వీనర్ గా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలోని యర్నగూడెం గ్రామానికి చెందిన అల్లంక సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర నియమాక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఇతర బీజేపీ నాయకులకు, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతీ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములుగా చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషిచేస్తానని తెలిపారు.

దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యానికి టీడీపీ ఎస్సీ సెల్ నివాళి

- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం

- దళితులకు జరుగుతున్న అన్యాయాల పట్ల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవేదన

- టీడీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: ఎమ్మెల్సీ అనంతబాబు తన దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన అమానుష ఘటనకు నేటితో నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 13వ వార్డు ఇంచార్జ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి, రాజమండ్రి పట్టణ దళిత విభాగం అధ్యక్షుడు చాపల చిన్నరాజు పర్యవేక్షణలో స్థానిక పదమూడవ వార్డు అంబేడ్కర్ నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పాల్గొని టీడీపీ దళిత నాయకులతో కలసి డ్రైవర్ సుబ్రహ్మణ్యానికి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద దళితులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలు, అమానుష ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార దర్పంతో ఒక దళిత యువకుడిని ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి, మృతదేహాన్ని హతుడి ఇంటికే తీసుకెళ్లి పడేయడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో మానవత్వాన్ని తలదించుకునే ఘటనగా నిలిచిందన్నారు. బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరగాలని, దోషులకు కఠిన శిక్ష పడే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జగన్ పాలనలో దళితులపై దాడులు, హత్యలు, అవమానాలు తప్ప, దళిత సంక్షేమం కోసం చేసిందేమీ లేదని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా చిన్ని, బంగారం, నాగేశ్వరావు, ఏలూరు దేవి, ప్రసాద్, ఎర్రం శెట్టి రాజకుమార్, నీలాపు వెంకటేశ్వరరావు, రాయి అప్పన్న బాబు, వార్డు ప్రెసిడెంట్ నగర బోయిన రామకృష్ణ, పతివాడ సూరిబాబు, ముచ్చె రాము, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మహిళ ప్రాణాలు ప్రభుత్వం కాపాడాలి

-మహిళకు రాష్ట్ర ప్రభుత్వం లంగ్స్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించాలి

-మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చేతుల మీదుగా రూ. 50 వేలు చెక్ లు పంపిణీ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మహిళ దుర్గకు రాష్ట్ర ప్రభుత్వం లంగ్స్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న దుర్గకు, అమిర్ భాష మిత్రబృందం రూ.50 వేలు ఆర్థిక సహాయం చెక్కులు మాజీ ఎంపీ భరత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ మార్గాని ఫౌండేషన్ ద్వారా దుర్గ కు గతంలో ఆర్థిక సహాయం అందించామని, అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అనుయాదవ్ రూ. 1. 5 లక్షలు విలువ గల బంగారు చైన్ దుర్గాదేవికి అందించినట్లు వివరించారు. లంగ్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ కు సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారని, ఆరోగ్యశ్రీలో ఈ వ్యాధికి నిధులు మంజూరు అయ్యే అవకాశం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు ఆపరేషన్ కు నిధులు కేటాయించి మహిళ ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా అమిర్ భాష మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మార్గాని ఫౌండేషన్ నాయకులు, ఉభయ రాష్ట్రాల బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ మార్గాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సంబంధిత గోడౌన్ ల నిర్మాణాలను త్వరితం గా పూర్తి చేయండి

- కాకినాడ జిల్లా కలెక్టర్ నరేంద్ర ప్రసాద్

కాకినాడ (మనసులో మాట) మే 19 అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం క్రింద జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా చేపట్టిన గొడౌన్ల నిర్మాణాలను వచ్చే జూలై మాసాంతంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరీంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో ఆయన, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి సహకార, మార్కెటింగ్, డ్వామా, జిల్లా పరిషత్, పపంచాయితీరాజ్, ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి, ఏఐఎఫ్ పథకం క్రింద గొడౌన్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా ఒక్కక్కటి 40 లక్షలు అంచనాతో 23 గొడౌన్ల నిర్మాణం చేపట్టగా, ఇప్పటి వరకూ 3 నిర్మాణాలు పూర్తయ్యాయని, మరో 14 నిర్మాణాలు వివిధ దశలో ఉన్నా యన్నారు. పురోగతిలో ఉన్న గొడౌన్లు జూలై నెలాఖరులోగా పూర్తి చేసి వినియోగం లోకి తేవాలన్నారు. పూర్తయిన గొడౌన్లకు జిల్లా పరిషత్ నిధులతో విద్యుత్, త్రాగనీటి వసతులు కల్పించాలని జడ్పీ సిఈఓ కు సూచించి, ఇందుకు అవసరమైన అంచనాలనూ సిద్ధం చేయాలని ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే డ్వామా ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన గొడౌన్లకు అప్రోచ్ రోడ్లు అభివృద్ధి చేయాలని సూచించి, పనుల అంచనాలను సిద్ధం చేయాలని పంచాయితీరాజ్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి బి. శ్రీనివాసరెడ్డి, జడ్పీ సి ఈ ఓ వివివిఎస్ లక్ష్మణరావు, డ్వామా పిడి ఎస్. మధుసూధన్, మార్కెటింగ్, పంచాయితీరాజ్, ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్, పాక్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీలను అణగదొక్కే కుట్ర

- తప్పుడు జనాభా లెక్కలతో పచ్చ పత్రిక కట్టు కథలు
- రాజమండ్రి ఎంపీ సీటును బీసీలకు దూరం చేసే ఎత్తుగడ
- మాజీ ఎంపీ మార్గాని భరత్ ధ్వజం
- రాజమండ్రిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ మార్గాని భరత్
- తూర్పు గోదావరి జిల్లా జనాభాలో 1994లోనే 50శాతానికి పైగా బీసీ జనాభా
- ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 60 శాతానికి పైగానే ఉండొచ్చు
- కానీ 29 శాతమే అని ఆ 'పత్రిక' తప్పుడు లెక్కలతో బురిడీ కొట్టించే యత్నం
- వైఎస్ జగన్ రాజమండ్రి ఎంపీ సీటును బీసీలకు కేటాయిస్తున్నారని అక్కసు
- టీడీపీలో ఎప్పటికీ ఈ సీటు కమ్మవారికేనని గతంలోనే తేల్చిచెప్పిన చంద్రబాబు: మాజీ ఎంపీ మార్గాని భరత్



రాజమహేంద్రవరం (మనసులో మాట), మే19: ఒక ప్రముఖ దిన పత్రికను అడ్డం పెట్టుకుని చంద్రబాబు బీసీలను అణగదొక్కే కుట్రలు చేస్తున్నాడని, తూర్పు గోదావరి జిల్లాలో బీసీల జనాభాపై ఆ పత్రికలో వచ్చిన తప్పుడు లెక్కలే అందుకు నిదర్శనమని మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపడ్డారు. రాజమండ్రిలోని పార్టీ కార్యాలయంలో భరత్ మీడియాతో మాట్లాడారు. ఓడినా గెలిచినా టీడీపీలో రాజమండ్రి ఎంపీ సీటు ఎప్పటికీ కమ్మ సామాజికవర్గానికేనని చంద్రబాబు ఫిక్స్ అయిపోయాడని, కానీ వైఎస్ జగన్ బీసీలకు కేటాయిస్తుంటే చూసి ఓర్వలేక బీసీ జనాభా లెక్కల విషయంలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నాడని ఆరోపించారు. 1994లోనే మరళీధర్ కమిషన్ నివేదిక ప్రకారం తూర్పు గోదావరిలో బీసీల జనాభా 50 శాతం ఉంటే, ఇప్పుడు 29 శాతమేనని ఆ పచ్చ పత్రిక ఎలా రాస్తుందని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకం ఆడబిడ్డ నిధి అమలు చేస్తే రాష్ట్రం అప్పులపాలవుతుందని మాటమార్చిన కూటమి, మూడో బిడ్డకి రూ.30వేలు, నాలుగో బిడ్డకు రూ.40వేలు ఇస్తామని చెబితే మాత్రం మాట తప్పరని గ్యారెంటీ ఏమిటని ప్రశ్నించారు. మహిళలను చంద్రబాబు పిల్లలను కనే యంత్రాలుగానే చూస్తున్నారని, రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించకపోతే ఎక్కువ మంది ఉన్న కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని హెచ్చరించారు. దీనికి చంద్రబాబు ఏం భరోసా ఇస్తారో చెప్పాలని డిమాండు చేశారు. దీంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గించాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

బీసీలకు వ్యతిరేకంగా పచ్చ పత్రిక కుట్రలు..

టీడీపీకి అనుకూలంగా పనిచేస్తున్న పచ్చ పత్రిక బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్ర జనాభాలో ఓసీలు, ఎస్సీలు, ఎస్టీల సంఖ్యను ప్రస్తావించిన పచ్చ పత్రిక.. బీసీల సంఖ్యను కావాలనే ప్రస్తావించలేదన్నారు. బీసీల జనాభా సంఖ్యను గనుక రాస్తే చంద్రబాబుకి ఇబ్బంది అనే కారణంతోనే బీసీల జనాభా గురించి రాయలేదు. 1994లోనే మురళీధర్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 52 శాతం ఉన్నారని చెబితే, ఇప్పుడు పచ్చ పత్రిక రాసిన లెక్కల ప్రకారం 50 శాతమేనని తేల్చిందని, వాస్తవంగా లెక్కలు కడితే బీసీల జనాభా 60 శాతానికి పైగానే ఉంటుందన్నారు. ఆ పత్రిక ఒక పద్ధతి ప్రకారం పనిగట్టుకుని బీసీలను అణగదొక్కే కుట్రలు చేస్తోందని విమర్శించారు. నిన్నటి పత్రికలో తూర్పు గోదావరి జిల్లాలో బీసీల జనాభా 29 శాతమేనని రాశారు. ఈ రోజు చూపించిన లెక్కల ప్రకారం మొత్తం 22 లక్షల జనాభాలో ఓసీలు, ఎస్సీలు, ఎస్టీలు పోను బీసీలు 50 శాతమని తేలిందన్నారు. బీసీల జనాభా నిష్పత్తిని దృష్టిలో ఉంచుకుని వైఎస్ జగన్ రాజమండ్రి ఎంపీ సీటును బీసీలకు కేటాయించారన్నారు. కానీ టీడీపీ మాత్రం ఓసీలకు కేటాయించిందని, బీసీల సంఖ్య 50 శాతం ఉందని తెలిస్తే టీడీపీ కూడా ఈ సీటును బీసీలకే కేటాయించాల్సి వస్తుందనే అక్కసుతోనే ఆ పచ్చ తప్పుడు లెక్కలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. గతంలో తమ తండ్రి రాజమండ్రి ఎంపీ సీటుని బీసీలకు కేటాయించాలని చంద్రబాబుని అడిగితే ఒక సీటు కోల్పోయినా ఇష్టమే కానీ, ఈ సీటుని కమ్మ వారికి తప్పితే ఇతరులకు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారన్నారు.

ఆడవారు పుల్లలను కనే యంత్రాలా?!..

ఆడవారిని పిల్లలను కనే యంత్రాలుగా చంద్రబాబు భావిస్తున్నాడని, మూడో బిడ్డను కంటే 30 వేలు, నాలుగో బిడ్డను కంటే 40 వేలు ఇస్తానని చెబుతున్నాడన్నారు. మరి చంద్రబాబు, ఆయన కొడుకు నారా లోకేష్‌లు ఎందుకు ఒక్కరితోనే సరిపెట్టారు? కుటుంబ నియంత్రణ పాటిస్తున్నారని ప్రశ్నించారు. ఒకరిద్దరి పిల్లలకే ఉచిత విద్య, వైద్యం అందించని చంద్రబాబు.. ముగ్గురు, నలుగురేసి పిల్లల్ని కంటే వారి బతుకులు ఏమైపోవాలి..వారి జీవన ప్రమాణాలు పెంచడానికి చంద్రబాబు ఏం భరోసా ఇస్తాడని భరత్ సూటిగా ప్రశ్నించారు. కుటుంబ నియంత్రణ పాటించడం ద్వారా చంద్రబాబు రాష్ట్రంలో మానవ జీవన ప్రమాణాలు పెంచాడని 2013లో టీడీపీ ట్వీట్ చేసిందని, ఇప్పుడు మాత్రం ముగ్గురు, నలుగురేసి పిల్లల్ని కనాలని ప్రచారం చేస్తున్నాడన్నారు. ఆడబిడ్డ నిధి పేరిట ఒక్కో మహిళకు నెలకు రూ. 1500లు ఇస్తానని చెప్పి చంద్రబాబు వంచించాడని, దాని గురించి అడిగితే మహిళలకు ఏడాదికి రూ. 1500లు ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేయాలని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పాడన్నారు. చంద్రబాబు చెప్పే రూ. 30 వేలు, రూ. 40 వేలు కూడా అలానే ఉంటుందని ఎద్దేవా చేశారు. ఆయన మాటలు నమ్మితే నిండా మునిగిపోయినట్టే అన్నారు. ఆనాడు వైఎస్ జగన్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం తీసుకొస్తే తెలుగు భాషని చంపేస్తున్నారని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ దుష్ప్రచారం చేశారని, తమ పిల్లలతో సమానంగా రాష్ట్రంలో పేదల పిల్లలెవరూ ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదని కుట్ర చేశారన్నారు. కానీ నేడు లోకేష్ తన కొడుకుని మాత్రం ఇంగ్లీష్ మీడియంలోనే చదివిస్తూ ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడిస్తున్నాడన్నారు.

పెట్రోల్, డీజిల్‌పై 50 శాతం వ్యాట్ ఎప్పుడు తగ్గిస్తారు?..

కూటమి అధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ లపై ఉన్న వ్యాట్ 50 శాతం తగ్గిస్తామని, చార్జీలు తగ్గిస్తామని చంద్రబాబు, లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రచారం చేశారని, చివరికి కూటమి మేనిఫెస్టోలోనూ పెట్రోల్ డీజిల్ చార్జీలు నియంత్రిస్తామని చెప్పారని భరత్ గుర్తు చేశారు. కానీ రెండేళ్లుగా ధరలు తగ్గించకపోగా ఏపీని పెట్రోల్ డీజిల్ ధరల్లో దేశంలోనే నెంబర్ వన్ చేసేశారన్నారు. కేంద్రం ధరలు పెంచితే దుబారా ఖర్చులు తగ్గించాలని సెలవిచ్చారని, ఒక పక్క కేబినెట్ జరుగుతుండగానే మంత్రి నారా లోకేష్ పుట్టపర్తికి ప్రత్యేక విమానంలో వెళ్లాడని, మర్నాడే చంద్రబాబు మరో ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి వెళ్లాడన్నారు. నా సొంత డబ్బుతోనే తిరుగుతున్నానని చెప్పే లోకేష్.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు ఇలా ప్రత్యేక విమానంలో తిరగలేదు?.. మరో రీల్స్ మంత్రి రామానాయుడు సైకిల్ తొక్కుతూ వెనుక కార్లతో సెక్యూరిటీని పరుగులు పెట్టించాడమ్నారు. పైన డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించి ప్రచారం ఊదరగొట్టాడని, కారుల్లో తిరిగేదానికన్నా సైకిల్ తొక్కి ఇంకా ఎక్కువ ఖర్చు చేశారని, ఈ రీల్స్ మంత్రి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గే వరకు కారు ఎక్కనని శపథం చేయాలన్నారు.

అవినీతి మయంగా పుష్కరాల పనులు..

"మార్గాని భరత్ పేరుతో ఎక్కడ శిలాఫలకం కనపడితే దాన్ని ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పగలగొట్టిస్తున్నాడని భరత్ ఆరోపించారు. శిలాఫలకం పగలగొట్టడంలో ఉన్న శ్రద్ధ రోడ్లు వేయడంలో లేదని మండిపడ్డారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద వైఎస్ జగన్ రాజమండ్రికి రూ. 125 కోట్లు కేటాయించారని, అందులో రివర్ ఫ్రంట్ కోసం రూ. 22 కోట్లు కేటాయించి వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపనలు చేస్తే దాన్ని మూడు భాగాలుగా విభజించి ఇప్పుడు పనులు చేస్తున్నారన్నారు. గతంలో పుష్కరాల్లో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే తక్షణమే కాంపౌండ్ వాల్ నిర్మించాలని సూచించారు. తూతూ మంత్రంగా పనులు చేసి నిధులు కాజేసే కుట్రలు చేస్తున్నారని భరత్ ఆరోపించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూన్ 15వ తేదీ నుంచి ఓటర్లు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

ఏలూరు, మే 19(మనసులో మాట) జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జూన్ 15వ తేదీ నుంచి ఓటర్లు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రారంభకానున్నది అని అన్నారు. జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు నిర్వహించే ఇంటింటా సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జూలై 21వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా విడుదల అవుతుందని తెలిపారు. తదుపరి అభ్యంతర సేకరణ కార్యక్రమం జూన్ 21వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు నిర్వహించాలని అన్నారు. అనంతరం సెప్టెంబరు 22వ తేదీన తుది ఓటర్లు జాబితా విడుదల చేస్తారని తెలిపారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు నిర్వహించే ప్రత్యేక విస్తృత పునశ్చరణ (ూx=) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అత్యంత కీలకంమని అన్నారు. ఇందుకు సంబంధించి ఇఆర్వోస్, ఏఇఆర్వోస్, బూత్ లెవెల్ అధికార్లు, సూపర్వైజర్లు, తదితరులకు జూన్ 05 వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఏర్పాట్లు, శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు సమర్థవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. జూన్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకూ బూత్ లెవల్ ఏజెంట్లకు ఓరియంటేషన్ వర్కు షాప్లు ఇఆర్వోస్ నిర్వహించాలని ఆదేశించారు. 1200 మంది ఓటర్లు దాటిన పోలింగు బూతులను వివిధ రాజకీయ పార్టీప్రతినిదులు సమావేశంలో చర్చించి, క్రొత్త పోలింగు స్టేషనులకు ప్రతిపాదనలను పంపించాలని అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్లగణనను పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఈనెల 25వ తేదీలోగా జిల్లా స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని, ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు, బి.ఎల్.వో పోస్టులు వివరాలుపై నివేదికను వెంటనే సమర్పించాలన్నారు.

ప్రతిష్టాత్మకంగా జనన గణన - చంద్రకళ

సామర్లకోట (మనసులో మాట) మే 19.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా జనన గణన జరుగుతున్నట్లు సెన్సెస్ రీజినల్ డైరెక్టర్ చంద్రకళ తెలిపారు. మంగళవారం సామర్లకోట మున్సిపల్ పరిధిలో కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో జరుగుతున్న సెన్సెస్ విధానాన్ని ఆర్జెడి చంద్రకళ ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే బృందాలు ఇంటింటా జనాభా లెక్కల సేకరణ పక్కాగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య పట్టణ పరిధిలో ఇప్పటివరకు జరిగిన జనాభా సేకరణ వివరాలు, బృందాల పనితీరును ఆర్జెడి చంద్రకళకు వివరించారు. ప్రతి ఇంట తనిఖీలు చేస్తూ జనాభా లెక్కలు పక్కాగా నిర్వహించాలని, జనన గణన వేగవంతం చేయాలని ఆర్జెడి చంద్రకళ ఆదేశించారు. పట్టణ పరిధిలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న జనాభా లెక్కల సేకరణ కార్యక్రమాన్ని ఆర్జెడి చంద్రకళ స్వయంగా పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జనాభా సేకరణకు ప్రజలు సహకరించాలని చంద్రకళ కోరారు

జూలై 19న బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి తరలిరండి..

- భమిడిపల్లి బాబు అధ్యక్షతన ఘనంగా పోస్టర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డు మన్యం ఫణికుమార్ గార్డెన్స్‌లో జూలై 19వ తేదీ ఆదివారం నిర్వహించే బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం (బ్రాహ్మణ గర్జన)కు ప్రతీ ఒక్కరు తరలివచ్చి జయప్రదం చేయాలని పలువురు బ్రాహ్మణ సంఘ ప్రముఖులు, పురోహితులు పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం (బ్రాహ్మణ గర్జన) బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక గోదావరి గట్టున ఉన్న కాకివారి భవనంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. భమిడిపల్లి వెంకట రమణమూర్తి (భమిడిపల్లి బాబు) అధ్యక్షతన ఏర్పాటైన ఈ కార్యక్రమంలో పుట్రేవు సూర్య వెంకటరావు, దూర్వాసుల సత్యనారాయణ, ముత్య సత్యనారాయణ, నిమిషకవి వెంకటేష్, కోలగంటి రమేష్, రెండు చింతల వెంకట శ్రీనివాసరావు, ఆకెళ్ల నారాయణ మూర్తి, రాజమహేంద్రవరం ప్రముఖ పురోహిత అర్చక సంఘాలు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రముఖ దేవాలయాల డైరెక్టర్లు తేజోమూర్తుల లక్ష్మీ నరసింహ మూర్తి, పెండ్యాల భవాని, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పన్నాల లక్ష్మీ సంతోషి, మణికంఠ శర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భమిడిపల్లి బాబు మాట్లాడుతూ బ్రాహ్మణులపై దూషణ, భూషణలు, అర్చకులపై దాడులు అధికంగా జరుగుతున్నాయని, ఇకపై వాటిని సహించేది లేదని స్పష్టం చేశారు. బ్రాహ్మణులపై ఏ సామాజిక వర్గమైనా ఇష్టమొచ్చినట్టుగా నోరు పారేసుకుంటే మాత్రం తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశం ద్వారా బ్రాహ్మణులకు రక్షణ చట్టం అమల్లోకి తేవడంతో పాటు వారి సంక్షేమానికి మరింతగా ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇచ్చేలా పాలకుల దృష్టికి తీసుకుని వెళ్లడానికి కార్యాచరణ చేస్తున్నామని తెలిపారు. పలువురు బ్రాహ్మణ ప్రముఖులు మాట్లాడుతూ ఇటువంటి సమావేశానికి బ్రాహ్మణులందరూ సంఘటితమై హాజరు కావాలని పిలుపునిచ్చారు. అందరూ ఐక్యంగా ముందుకు సాగినప్పుడే బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంక్షేమ ఫలాలు అందడంతో పాటు వారికి సమాజంలో ఉన్న విలువ చాటి చెప్పడానికి వీలవుతుందన్నారు. ఈ సమావేశానికి కావాల్సిన వనరులు సమకూర్చుకునేందుకు అవసరమైన కమిటీలను ఏర్పాటు చేసి ప్రతీ ఒక్క బ్రాహ్మణుడు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా హాజరయ్యేలా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అన్ని జిల్లాలు, మండల కేంద్రాలు చేసి కార్యక్రమానికి బ్రాహ్మణులను సన్నద్ధం చేయాలని కోరారు. ఒక్క రాజమహేంద్రవరం నగరంలోనే సుమారు 20 వేల మంది వరకు బ్రాహ్మణులు ఉన్నారని, జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ కుటుంబాలను కూడా సమీకరించి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

అప్కాస్ ను ఎత్తివేస్తే ప్రభుత్వం నేరుగా జీతాలు ఇవ్వాలి

-ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు - ఆర్ఎంసీ ముందు మున్సిపల్ కార్మికుల ధర్నా

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్ ను రద్దు చేసే ఆలోచన ఉంటే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి ప్రభుత్వం నేరుగా జీతాలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు డిమాండు చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంతకు ముందు నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాంబాబు లు మాట్లాడుతూ అప్కాస్ లో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాల సభ్యులు పనిచేస్తున్నా ఇప్పటికీ జీతాలు మంజూరు కాలేదని అన్నారు. అదే విధంగా 60 సంవత్సరాల పూర్తయిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు కూడా వెంటనే ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండు చేశారు. రిక్షా కార్మికులు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, 12 గంటలు పనిచేయించుకుని కేవలం రూ.9 వేలు మాత్రమే వేతనం ఇస్తున్నారని, వారికి రూ.21 వేలు చెల్లించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు గిరి, గుడుపు గిరి, రాజమహేంద్రవరం నగర కార్యదర్శి కాకి శారద, పనతల పోలమ్మ, వీ సుగుణాకర్, మీసాల దేవి భవాని, సరస్వతి, లోకేశ్వరి, మంగళగిరి వెంకట లక్ష్మి, సంగారెడ్డి లక్ష్మి, అల్లం రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సత్ఫలితాలనిస్తున్న బడి పిలుస్తోంది

-డీఈఓ వాసుదేవరావు - ఆర్యాపురం నన్నయ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ర్యాలీ - హాజరైన రాష్ట్ర పరిశీలకుడు ప్రభాకర్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 19: గత మూడు వారాలుగా రాజమహేంద్రవరం అర్బన్ లో విద్యా శాఖ నిర్వహిస్తున్న "బడి పిలుస్తోంది!" ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ కార్యక్రమం సత్ఫలితాలనుఇస్తోందని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కంది వాసుదేవరావు అన్నారు. స్థానిక ఆర్యాపురం నన్నయ నగర పాలక సంస్థ హై స్కూల్ ప్లస్ ప్రాంతంలో మంగళవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి బడి పిలుస్తోంది ప్రత్యేక ఎన్ రోల్ మెంట్ ర్యాలీ నిర్వహించారు. నన్నయ హై స్కూల్ ప్లస్ పాఠశాలలో మొన్నటి పదవ తరగతి ఫలితాల్లో ఎనిమిది మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో ఇద్దరు, మొదటి సంవత్సరంలో ఇద్దరు విద్యార్థినులు కార్పొరేట్ కళాశాలకు ధీటుగా మార్కులు సాధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్య కు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, మన ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య ఉచితంగా లభిస్తోందన్నారు. మంగళవారం పన్నెండు అడ్మిషన్ లు జరగడం ముదావహం అన్నారు. రాష్ట్ర పరిశీలకుడు ప్రభాకర్ మాట్లాడుతూ.. అర్బన్ లో విద్యా శాఖ నిర్వహిస్తున్న ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ లో మూడు క్లస్టర్ కాంప్లెక్స్ లలో తానూ పాల్గొన్నానని, తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ విద్యా సంవత్సరం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల పేర్లు, ఫొటోలు ప్రముఖ దినపత్రికల్లో ప్రచురించడం సమాజంలో గొప్ప స్పందన తీసుకువచ్చిందన్నారు. 34 వ వార్డ్ ఇన్చార్జి కే శ్రీనివాసరావు, తన సహచర వార్డు పెద్దలు క్లస్టర్ ఇన్చార్జ్ జానకిరామ్, బుడ్డిగ రవి, శివారెడ్డి, సత్తిబాబులతో కలిసి ర్యాలీలో పాల్గొని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ఘనత, నన్నయ హై స్కూల్ ప్లస్ ప్రగతి గురించి సమగ్రం గా వివరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా సీఎంఓ శ్రీనివాసరావు, ఐటీ వింగ్ ఏపీఓ సత్తిబాబు, అర్బన్ ఎంఈఓ ఎంవీఎం సుబ్రహ్మణ్యం, నన్నయ హై స్కూల్ ప్లస్ ప్రధానోపాధ్యాయులు బీవీ అనంద్, క్లస్టర్ కాంప్లెక్స్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎం టీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

- పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

- భోజనం తో పాటు ప్రతీ ఒక్కరికి మామిడి పండు పంపిణీ

జగ్గంపేట (మనసులో మాట) మే 19.. జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం ఘనంగా నిర్వహించబడింది. గత రెండేళ్లుగా సొంత నిధులతో ప్రతి మంగళవారం నిరంతరం ఈ క్యాంటీన్ నిర్వహిస్తూ పేదలకు అన్నదానం చేస్తున్న తుమ్మలపల్లి రమేష్ సేవా కార్యక్రమాలకు ప్రేరణగా కొయ్యన్న ఉమా మహేశ్వర రావు సతీమణి ఈ వారం క్యాంటీన్ నిర్వహణ ఖర్చులను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనంతో పాటు మామిడి పండ్లు పంపిణీ చేశారు. తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వయంగా పేదలకు అన్నం వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, "మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత రెండేళ్లుగా ప్రతి మంగళవారం నిరంతరం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. ఈ వారం క్యాంటీన్‌కు విరాళం అందించిన కొయ్యన్న ఉమా మహేశ్వర రావు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ రోజు నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కొయ్యన ఉమా మహేశ్వర రావు దంపతులు, కురుమల్ల నాగేశ్వరావు, సత్తి సోమరాజు, టాటా శ్రీను, డ్రిల్ మాస్టారు, గుంటముక్కల చిన్న, కొలమూరు బుజ్జి జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దానేశ్వరి ఆలయంలో ముగిసిన వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 19 : తాడేపల్లిగూడెం 6, 11వ వార్డు మధ్య వేంచేసియున్న శ్రీ దానేశ్వరి తల్లి వార్షికోత్సవం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారిని దర్శించేందుకు స్థానికులతో పాటు పరిసర వార్డుల ప్రజలు తరలివచ్చారు. అనంతరం ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 3వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు నిర్వాహకులు కట్టా నాగరాజు, చంటి, శివాజీ నాయుడు, గోవిందు రాజేష్ తెలిపారు.